

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

మంచి కోసం, సాటి మనిషి కోసం చేసిన త్యాగానికి మరణం లేదని చాటిచెప్పిన దివ్య చరితుడు ఏసుక్రీస్తు. విశ్వశాంతి కోసం, ప్రేమ నిండిన సమాజ స్థాపన కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఏసు చరితను, క్రీస్తు బోధనలను గుడ్ ఫ్రైడే సందర్భంగా స్మరించుకుందాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



## యువగళం 800 కిలోమీటర్లు మజిలీ

**చినీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు హామీ - సింగణమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద శిలాఫలకం ఏర్పాటు**

యువగళం పాదయాత్ర మరో మైలు రాయి చేరుకుంది. యువగళం పాదయాత్ర 800 కి.మీ. మైలురాయిని చేరుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరో హామీ ఇచ్చారు. సింగనమల నియోజక వర్గం, గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద తాను ఇచ్చిన హామీకి గుర్తుగా లోకేష్ ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జన చైతన్యమే యువగళం ధ్యేయం. సమస్యల పరిష్కారానికి మార్గం. పాదయాత్ర 800 కి.మీ. మైలురాయికి చేరిన సందర్భంగా సింగనమల నియోజకవర్గం, గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చీనీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలని నిర్ణయించుకున్నాను అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు.



## ఇదీ.. దమ్ము అంటే!



**వైసీపీ నాయకుల నోరు మూయిస్తున్న సెల్ఫీ ఛాలెంజీలు**

**యువగళం పాదయాత్రలో ప్రతి రోజూ సెల్ఫీ ఛాలెంజీలు విసురుతున్న లోకేష్**

**తాజాగా టిడ్కో ఇళ్లు చూపుతూ చంద్రబాబు సెల్ఫీ ఛాలెంజ్**

**'దమ్ము' అని మాట్లాడే వైసీపీ నేతల 'దుమ్ము' దులుపుతున్న టిడిపి**

తెలుగుదేశం పార్టీ దమ్ము ఏమిటో ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతుంది. రాజకీయాలలో దమ్ము అంటే రోడ్డు మీద వీధి రౌడీల తరహాలో తొడలు కొట్టుకుంటూ విసురుకునే ఛాలెంజ్ కాదు. తాను చేసిన అభివృద్ధిని సగర్వంగా చెబుతూ అందుకు సజీవ సాక్ష్యంగా వున్న చోట సెల్ఫీ ఫోటో దిగి ప్రజల ముందు వుంచి, ఇలాంటిది నువ్వేమైనా చేసావా అంటూ సవాల్ విసరటం. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తొలిసారిగా ఈ విధమైన సెల్ఫీ ఛాలెంజ్ కు శ్రీకారం చుట్టారు. ఇప్పుడది రాష్ట్రవ్యాప్తంగా ఒక పెద్ద సునామీని రేకెత్తిస్తోంది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సైతం తాను సిఎం గా నిర్మించిన టిడ్కో గృహ సముదాయం ముందు శుక్రవారం స్వయంగా సెల్ఫీ దిగి ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. " చూడు జగన్ ఇవే మా ప్రభుత్వ హయాంలో పేదలకు నాడు నెల్లూరు లో కట్టిన వేలాది టిడ్కో ఇళ్లు. టిడిపి హయాంలో నిర్మించిన లక్షల ఇళ్లకు ఇవే సజీవ సాక్ష్యం అని చంద్రబాబు ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. ఈ నాలుగేళ్లలో నువ్వు కట్టిన ఇళ్లు ఎన్ని? నువ్వు కట్టిన ఇల్లెక్కడ? జవాబు చెప్పగలవా? అంటూ జగన్ ను ట్యాగ్ చేస్తూ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తన మొబైల్ ఫోన్ తో నెల్లూరులోని టిడ్కో గృహ సముదాయం వద్ద స్వయంగా సెల్ఫీ తీసి ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసరాలని టిడిపి నాయకులు, కార్యకర్తలకు చంద్రబాబు

IIలో

## జనం నిన్నెందుకు నమ్మాలి జగన్?

**నారా లోకేష్ సూటి ప్రశ్న**



**సొంత కుటుంబ సభ్యులే జగన్‌ని నమ్మటం లేదు**

**రాష్ట్రాన్ని ముంచేసిన జగన్ ప్రజలకు భవిష్యత్ ఇస్తాడా?**

**చెత్త పాలన గురించి ఏం చెప్పాలి?**

**స్టిక్కర్‌లు అతికిస్తే పీకి పారేయండి**

**గార్లదిన్నె బహిరంగ సభలో నారా లోకేష్**



నువ్వే మా నమ్మకం, నువ్వే మా భవిష్యత్తు, జగన్ కి చెబుదాం అని మూడు కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తున్నారు అంట. అందులో మొదటిది నువ్వే మా నమ్మకం కార్యక్రమం. నిన్ను కన్న అమ్మ నమ్మలేదు. తోడబుట్టిన చెల్లి షర్మిల, సునీత నిన్ను నమ్మలేదు. నీ బావలు బ్రదర్ అనిల్, రాజశేఖర్ రెడ్డి నిన్ను నమ్మలేదు. సొంత కుటుంబ సభ్యులే నమ్మని జగన్ ని జనం ఎందుకు నమ్మాలి? అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం

II,IIIలో



## జనం అంటే జగన్‌కి కక్ష: బాలకృష్ణ

పూర్తి వివరాలు 10లో

# జగనే రాష్ట్ర దరిద్రం

**- నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు పార్టీ శ్రేణులకు ఆదేశం -**

- ఎన్నికలు వస్తేనే జగన్ అనే శని విరగడ అవుతుంది
- టిడ్కో ఇళ్ళు దెయ్యాల కొంపలుగా ఎందుకు మార్చారు?
- టిడిపి హయాంలో భారీగా సంక్షేమ కార్యక్రమాలు
- అందరి లెక్కలూ తేలుస్తాం
- కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీ.. వైనాట్ పులివెందుల?
- జోనల్ సమీక్షా సమావేశంలో చంద్రబాబు ప్రసంగం



జగనే మానమ్మకం అనిగానీ, జగనే మా భవిషత్ అని గానీ ఎవరూనమ్మకండి. జగనే రాష్ట్ర దరిద్రం అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి. అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. జగన్ తీసుకొచ్చిన గంజా యి. గన్ కల్చర్ తో రాష్ట్రం ఎటుపోతోందో ఆలోచించండి. యువత జీవితాలు, మద్యా నికి బానిసలైన వారి జీవితాలు ఏపని చేయడానికి పనికిరాకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరులో శుక్రవారం జరిగిన జోన్ 4 సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. సమావేశంలో

IVలో

# యువగళం జైత్రయాత్ర

- యువగళంతో అడుగులు వేసిన బాలయ్య!
-ఆనందంతో అభిమానుల కేరింతలు
-మార్తాడు 800 కి.మీ. శిలాఫలకం ఆవిష్కరణ
-చీనీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు హామీ
-గంజాయి వద్దు బ్రో అంటూ వినూత్నంగా సందేశం





శింగనమల: అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రం విజయవంతంగా ముందుకు సాగుతోంది. 63వరోజు పాదయాత్ర మార్తాడు శివార్లలోని క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ పాదయాత్రకు సంఘీభావం తెలియజేస్తూ యువనేతతో కలిసి అడుగులు వేశారు. బాలయ్యను చూసిన అభిమానులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పాదయాత్ర 800 కి.మీ. మైలురాయిని అధిగమించిన సందర్భంగా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత చీనీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలని నిర్ణయించారు.  ఇచ్చిన హామీకి గుర్తుగా ఈ సందర్భంగా



యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాదయాత్రలో నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ గంజాయి వద్దు బ్రో అంటూ ప్రత్యేకమైన టోపీలు ధరించి వినూత్నంగా సందేశమిచ్చారు. గంజాయి వద్దు బ్రో అని రాసిన టీషర్టులు, టోపీలు ధరించి వాలంటీర్లు, తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ కార్యకర్తలు యాత్రలో పాల్గొన్నారు. గంజాయి,డ్రగ్స్ కి  ఏపి కేర్ ఆఫ్ అడ్రస్ గా మారిందంటూ గత 63 రోజులుగా యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. జగన్ పాలనలో ఏపి గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా మారిందంటూ యువనేత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆఖరికి తిరుమలని కూడా వైసిపి గంజాయి మాఫియా వదలడం లేదన్నారు. గంజాయి వలన యువత భవిష్యత్తు నాశనం అవుతుందని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. టిడిపి హయాంలో 40వేల కోట్ల రూపాయిలు విలువ చేసే గంజాయి ని తగలబెడితే ఇప్పుడు ఏకంగా వైసిపి నాయకులు గంజాయి పంట సాగుచేస్తున్నారని వాపోయారు. పాదయాత్ర లో ఉండగా చంద్రగిరి లో ఒక తల్లి వచ్చి తన కుమార్తె గంజాయి కి బానిస అయ్యింది అని చెప్పింది. ఆ సంఘటన నన్ను కలచివేసింది. అందుకే గంజాయి కి వ్యతిరేకంగా పెద్ద



ఎత్తున పోరాటం చెయ్యాలని నిర్ణయం తీసుకున్నాం. టిడిపి హయాంలో పెట్టిన డిఎడిక్షన్ సెంటర్లు కూడా వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేశారు. యువత అంతా డ్రగ్స్, గంజాయి కి దూరంగా ఉండాలని యువనేత లోకేష్ పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వైసిపి



గంజాయి మాఫియా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

యువనేత పాదయాత్రలో వ్యక్తమైన అభిప్రాయాలు:

34ఎకరాల పొలంఉండేది. ఇప్పుడు టీ అమ్ముకుంటున్నా!

-జి.సుధాకర్ నాయుడు, కల్లుమడి, శింగనమల నియోజకవర్గం.

మాది శింగనమల నియోజకవర్గం కల్లుమడి గ్రామం. నా భార్య రాధమ్మ పేరిట కర్నూలు జిల్లా కృష్ణగిరిలో మాకు 34ఎకరాల పొలం ఉంది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30ఏళ్లుగా మా అధీనంలో ఉన్న భూమిని వైసిపి నేతలు రికార్డులు తారుమారుచేసి లాగేసుకున్నారు. ఎమ్మార్వో నుంచి కలెక్టర్ వరకు



అధికారులందరికీ  మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. హైకోర్టు వెళితే మాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయినా కోర్టు ఉత్తర్వులు కూడా అధికారులు అమలుచేయడం లేదు. ప్రస్తుతం చేసేదిలేక మా గ్రామంలో టీకొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నా. నా జీవితం ఇటువంటి అరాచక ప్రభుత్వాన్ని చూడలేదు.

ఉన్న ఎకరం లాగేసుకున్నారు

-కేశవ, చిన్నరామప్ప, చెదళ్ల

మేము చెదళ్ల గ్రామానికి చెందిన అన్నదమ్ములం. 40ఏళ్లక్రితం మా పూర్వీకుల ద్వారా మాకు వచ్చిన ఎకరం భూమిని సంజీవ్, జగన్ అనే వారు లాగేసుకున్నారు. దీంతో కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి విత్తనాలు, ఎరువుల వంటివి ఏవీ మాకు అందడంలేదు. గత మూడేళ్లుగా నష్టాలే తప్ప లాభం లేదు. ఇక్కడి వైసిపి నాయకుల దృష్టి అంతా ఇసుక అమ్ముకోవడం, కబ్జాలపైనే. మమ్మల్ని పట్టించుకునే నాథుడు లేడు.

వ్యవసాయం లాభసాటిగా లేదు

-నల్లప్ప, రైతు, గనంపల్లి.

నాకున్న 5ఎకరాల పొలంలో శనగపంట వేస్తున్నాను. ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు, మరేఇతర సబ్సిడీలు రావడం లేదు. అకాల వర్షాలు, తెగుళ్ల కారణంగా వ్యవసాయం లాభసాటిగా లేదు. మాకు ఏ పథకాలు అందడం లేదు. చంద్రబాబు ఉన్నపుడు డ్రిప్ కు సబ్సిడీ



ఇచ్చేవారు. ఇప్పుడు దానిని ఆపేశారు. జగనన్న కాలనీలో ఇళ్లన్నీ వైసిపి నాయకులు, వాళ్లకు కావాల్సినవారే పంచేసుకున్నారు. మేం అడిగినా ఉపయోగం లేకపోగా, అరాచక చేస్తారు.



గొర్రెలు మేపుకుంటున్నా!

-చౌదన్న, రైతు, కొప్పలకొండ.

నాకు రెండు ఎకరాల పొలం ఉంది. కందిపంట వేయగా రూ.30వేల నష్టం వచ్చింది. నష్టాలతో వ్యవసాయం చేయలేక గొర్రెలు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నా. బోయ కులానికి చెందిన మా ఇల్లు వర్షం వచ్చినపుడు కారుతూ ఉంది. ఇల్లు ఇప్పించమని సర్పంచ్ ని అడిగినా స్పందించలేదు. ముగ్గురు బిడ్డలు ఉన్నారు. మార్కెట్లో నిత్యవసర ధరలన్నీ పెరిగిపోయాయి. బతుకుబండి లాగడం కష్టంగా ఉంది.



చైతన్యరథం



# జనం నిన్నెందుకు నమ్మాలి జగన్?

(మొదటిపేజి తరువాయి)

శింగనమల నియోజకవర్గం గార్లదిన్నే లో జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. వాలంటీర్ వాసు స్టిక్కర్ అతికిస్తే, ఆ స్టిక్కర్ పీకి సొంత కుటుంబమే నమ్మని జగన్ ని మేము ఎందుకు నమ్మాలి అని ప్రశ్నించండి అని లోకేష్ పిలుపునిచ్చారు. రెండో కార్యక్రమం మా భవిష్యత్తు నువ్వే. రాష్ట్రం భవిష్యత్తు నాశనం చేసిన వాడు ప్రజలకు భవిష్యత్తు ఎలా ఇస్తాడు. గంజాయి అమ్ముతూ యువత భవిష్యత్తు నాశనం చేస్తున్న వ్యక్తి మీ భవిష్యత్తు ఎలా అవుతాడు? అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచేసిన జగన్ మీ భవిష్యత్తు ఎలా అవుతాడు? ఐటీ ఎక్స్ పోర్ట్స్ లో ఏపి ని జీరో చేసిన వాడు మీ భవిష్యత్తు ఎలా అవుతాడు? అని లోకేష్ ప్రశ్నించారు. వాలంటీర్ వాసు స్టిక్కర్ అతికిస్తే, ఆ స్టిక్కర్ పీకి జగన్ మాకు పట్టిన దరిద్రం అని చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఇక మూడొవది జగన్ కి చెబుదాం? ఎం చెప్పాలి? ప్రత్యేక హెూదా గురించి చెబుదామా? పోలవరం గురించి చెబుదామా? విశాఖ రైల్వే జోన్ గురించి చెబుదామా? విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి చెబుదామా? పెంచేసిన పన్నుల గురించి చెబుదామా? కోడి కత్తి డ్రామా గురించి చెప్పాలా? బాబాయ్ మర్డర్ గురించి చెప్పాలా? చెత్త పాలన గురించి ఏం చెబుతాం అని విమర్శించారు. జగన్ చేసేవి అన్ని దొంగ పనులే అందుకే దొంగ మోహన్ అని పేరు పెట్టా. టెన్త్ ఫెయిల్ అయిన దొంగ మోహన్ కి అన్ని కన్నింగ్ తెలివితేటలేనున్నారు. దొంగ మోహన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు అని వివరించారు. దొంగ మోహన్ వాలంటీర్ వాసు ని పంపి గోబెల్స్ ప్రచారం మొదలు పెట్టారు. వాలంటీర్లు మీ ఇంటికి వచ్చి టిడిపి గెలిస్తే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తారు అని ప్రచారం చేస్తున్నారు. సంక్షేమాన్ని రాష్ట్రానికి పరిచయం చేసిందే టిడిపి బ్రదర్ జగన్. సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన హిస్టరీ దొంగ మోహన్ ది అని ఆయన పేర్కొన్నారు.

**100 పథకాలు రద్దు**

అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం గా దొంగ మోహన్ని గిన్నిస్ బుక్ లోకి ఎక్కించొచ్చు అని లోకేష్ ఎద్దేవ చేశారు. దొంగ మోహన్ యువతను చీట్ చేసాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. ఖైదీలకు 2 వేల రూపాయల మెస్ ఛార్జీలు ఇస్తుంటే, విద్యార్థులకు మాత్రం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు అని వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు అన్ని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే క్లియర్ చేస్తామని హామీయిచ్చారు. దొంగ మోహన్ మహిళల తాళిబొట్లు కూడా తాకట్టు పెట్టాడు.

మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడుఅని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. దొంగ మోహన్ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసాడని విమర్శించారు. దొంగ మోహన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయన్నారు. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. జగన్ పాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఇస్తున్నాడు. ఇన్పుట్ సబ్సిడీ ఎత్తేశాడు. డ్రిప్ ఇరిగేషన్ కూడా ఎత్తేసాడని విమర్శించారు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు....మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అని హెచ్చరించారు. చీని, అరటి, వేరుశనగ, టమాటో రైతుల్ని మేము ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దొంగ మోహన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. మీకు తెలియకుండా మీ వస్తువు దొంగిలిస్తే దొంగ అంటాం. ఏకంగా పోలీసుల డబ్బులే కొట్టేసాడు దొంగ మోహన్. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు అని ఆరోపించారు.

**బీసీలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు**

టిడిపి అధికారంలోకి రాగానే బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. వారికి శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తామని లోకేష్ వెల్లడించారు. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తామని చెప్పారు. బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు స్కాం మోహన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. బీసిల రక్షణ కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని వివరించారు. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తామని చెప్పారు. నెల్లూరు జిల్లా చాటగొట్ల లో వైసిపి నేత ప్రభాకర్ ఒక బీసీ వడ్డెర మహిళకు అప్పు ఇచ్చాడు. ఆ డబ్బు తిరిగి ఇవ్వలేదని వివస్త్రను చేసి దూషించాడు. ఆ అవమానం భరించలేక ఆ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని హామీ ఇచ్చారు. దళితులపై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉందన్నారు. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి



సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు. దళితులకు ఇచ్చిన 27 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు జగన్. అని ఆవేదన వ్యక్తం చేశారు.

**మైనారిటీలకు మోసం**

మైనారిటీలను వైసిపి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడని లోకేష్ విమర్శించారు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలులో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించిందని ఆరోపించారు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు, ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రముఖులను అందించిన శింగనమల**

రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, దేశానికి రాష్ట్రపతిగా నీలం సంజీవ రెడ్డి గారిని అందించిన నేల శింగనమల. పేద ప్రజల హక్కుల కోసం భూస్వాములు, పెట్టుబడిదారులతో పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన తరిమెల నాగిరెడ్డి గారు జన్మించిన ప్రాంతం ఇది అని లోకేష్ పేర్కొన్నారు. మొహరం సంతాప దినాలు ప్రారంభమయ్యే శ్రీ గుగూడు కుళ్లాయిస్వామి పవిత్ర పుణ్యక్షేత్రం ఉన్న స్థలం ఈ శింగనమల. ఇంత గొప్ప నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమని లోకేష్ చెప్పారు. యువగళం దెబ్బకి జగన్‌కి భయం పట్టుకుంది. నీది రాజారెడ్డి రాజ్యాంగం, నాది అంబేద్కర్ గారి రాజ్యాంగం అని ముందే చెప్పా. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని చెప్పినా వినలేదు. మీ కోసం పోరాడుతున్న లోకేష్ ని అడ్డుకోవడానికి వెయ్యి మంది పోలీసుల్ని రంగంలోకి దింపాడు జగన్ అని వివరించారు. దాని రిజల్ట్ ఏంటో తెలుసా 4 ఎమ్మెల్సీలు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనం జగన్ కి 4 మొట్టికాయలు వేసారు. దెబ్బకి దెయ్యం దిగొచ్చింది అని విమర్శించారు.

**దళితులకు న్యాయం చేయని ఎంఎల్ఏ**

శింగనమల ఎమ్మెల్యే పేరు జొన్నలగడ్డ పద్మావతి గారు. ఈవిడ ఎమ్మెల్యే అయితే ఇక్కడ దళితులకు న్యాయం జరుగుతుంది అనుకున్నారు. నియోజకవర్గం రూపు రేఖలు మారతాయి అనుకున్నారు. కానీ ఈమె పాలనలో దళితులకు అన్యాయమే జరిగింది అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె చాలా బిజీగా ఉంటారు. వారంలో 5 రోజులు బెంగుళూరు, 2 రోజులు అనంతపురంలో ఉంటారు. ప్రజా సమస్యలు ఆమెకు పట్టవు. పేరుకే పద్మావతి గారు ఎమ్మెల్యే పెత్తనం అంతా ఆమె భర్త సాంబశివారెడ్డిదే. ఇప్పటి వరకూ ఉన్న రికార్డులను మీ నియోజకవర్గం బ్రేక్ చేసింది. మీకు

11లో

చైతన్యరథం

# జనం నిన్నెందుకు నమ్మాలి జగన్?

(II తరువాయి)

మొత్తం 8 మంది ఎమ్మెల్యేలు. పద్మావతి, ఆమె భర్త సాంబశివారెడ్డి, ఇంకో ఆరుగురు బంధువులు. సాంబశివారెడ్డి శింగనమలను కేక్ లా కట్ చేసి కుటుంబసభ్యులకు పంచేసారు అని ఆరోపించారు. శింగనమల - శ్రీరాంరెడ్డి, గార్లదిన్నె - నరేందర్‌రెడ్డి, బుక్కరాయసముద్రం - రమణారెడ్డి, నార్పల - రఘునాథరెడ్డి, పుట్లూరు - రాఘవరెడ్డి, యల్లనూరు - ప్రతాప్‌రెడ్డి అని వివరించారు.వీళ్లంతా ప్రభుత్వ భూములు, వివాదాలు ఉన్న భూములను కొట్టేస్తున్నారు. సుమారుగా 500 ఎకరాలు లేపేసి వాటాలు వేసుకొని పంచేసుకున్నారు. నియోజకవర్గం లో ఇసుక, మట్టి ని ఘోరంగా దోచుకుంటున్నారు అని ఆరోపించారు. ఎన్నికల ముందు సొంత ఇల్లు లేదు అన్నవారు ఈ రోజు 25 కోట్లతో అదిరిపోయే ఇల్లు కట్టారు అని చెప్పారు. పాములాయి నుంచి ముచుకోట వరకు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతోంది. ముందుగానే ఏ రహదారి డిపిఆర్ తెలుసుకుని ఆయా మార్గంలో భూములు కొట్టేశారు. అమ్మడానికి ఒప్పుకొని రైతులపైకి రెవెన్యూ అధికారుల్ని ఉసిగొల్పి లాక్కున్నారు. ఎంతవరకు వెళ్లారంటే భూమి అమ్మడానికి అంగీకరించని రైతుకు చెందిన పచ్చటి పొలాన్ని ట్రాక్టర్ తో తొక్కించారు. పుట్లూరు మండలంలో కాల భైరవ స్వామి ఆలయ పునరుద్ధరణకు గ్రామస్తులు చందాలు వేసుకుని నిధిని ఏర్పాటు చేసుకున్నారు. గుడి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని సాంబశివరెడ్డి వద్దకు వెళితే రూ.10 లక్షలు కమిషన్ అడిగారు.సాంబశివారెడ్డి విద్యాశాఖ సలహాదారుడుగా పనిచేస్తూ ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలను బెదిరించి కోట్ల రూపాయలు కప్పం కట్టించుకున్నారు. ఈయన ఎంత గొప్ప సలహాదారుడంటే శింగనమల కెజిబివి హాస్టల్ లో ఒకే నెలలో రెండు సార్లు బాలికలకు ఫుడ్ పాయిజన్ అయ్యింది. కోడుమూర్తి గ్రామంలో 2.51 ఎకరాల ఎస్సీల స్మశానాన్నికబ్జా చేసారు. విండ్ మిల్, సోలార్ ప్రాజెక్టుల యాజమాన్యాలను బెదిరించి నెలకు కోటి రూపాయలు కొట్టేస్తున్నారు. బుక్కరాయసముద్రం మండలం భద్రంపల్లి లో రైతులకు చెందిన 18 ఎకరాల చుక్కల భూమి వైసిపి నాయకులు ఆక్రమించుకున్నారు అని ఆరోపణలు గుప్పించారు.

**టిడిపి హయాంలోనే అభివృద్ధి**

శింగనమలను అభివృద్ధి చేసింది టిడిపి. బుక్కరాయసముద్రం మండలం దెంతలూరు లో సెంట్రల్ యూనివర్సిటీ పనులు ప్రారంభించాం. వైసిపి వచ్చిన తరువాత ఆపేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేస్తాం. బుక్కరాయసముద్రం మండలం సిద్ధరామపురం లో పోలీసు క్వాటర్స్ నిర్మాణ పనులు ప్రారంభించాం. వైసిపి వచ్చిన తరువాత ఆపేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు పూర్తి చేస్తాం. నార్పల క్రాస్ లో పాలిటెక్నిక్ కళాశాల నిర్మించాం. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో చదివే బాలికల వసతి కోసం రూ. 2 కోట్ల వ్యయంతో నార్పల, శింగనమల లో హాస్టల్ నిర్మించడం జరిగింది అని లోకేష్ వివరించారు. అనంతపురం నుండి అరటి పండు విదేశాలకు ఎగుమతి అవుతుందంటే టిడిపి ముందు చూపే కారణం. టిడిపి ప్రభుత్వంలో విదేశాలకు అరటి ఎగుమతి చేసేందుకు జైన్, ఐఎంఎల్ కంపెనీలతో ఒప్పందం చేసుకోకముందు కేజీ అరటి రూ. 6 ఉండగా ప్రస్తుతం రూ. 32 ధర పలుకుతుందంటే చంద్రబాబు చలవేనన్నారు. గార్లదిన్నె శింగనమల మండల కేంద్రాలలో షాదీఖానాలను టిడిపి ప్రభుత్వం నిర్మించింది. మిగిలిన 10 శాతం పనులను వైసిపి పూర్తిచెయ్యలేదు. టిడిపి అధికారం వచ్చిన వెంటనే షాదీఖానాల నిర్మాణం పూర్తిచేస్తాం. గండికోట-నిట్టూరు-బుక్కాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు టిడిపి ప్రభుత్వంలో వేగంగా జరిగాయి. ఇప్పుడు వైసిపి ప్రభుత్వం ఆ పనులు ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. పుట్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ కు వైసిపి నాయకులు శిలాఫలకం వేసి ఏడాదైనా డిపిఆర్ పూర్తి కాలేదు. కొర్రపాడు గ్రామము నందు ఎస్సీ బాలికల కోసం 20 కోట్ల గురుకుల పాఠశాలను దాదాపుగా 90 శాతం పనులను పూర్తి చేస్తే, ఇప్పటి వరకు మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించలేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తిచేస్తాం. చిత్రావతి నదిపై తాడిపత్రి-పులివెందుల వెళ్ళేందుకు ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులు కమీషన్ల కోసం నిలిపివేసారు. వర్షాలు పడినప్పుడు ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. బ్రిడ్జ్ నిర్మాణాన్ని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిచేస్తామని వెల్లడించారు. అనంతపురం జిల్లా మా కుటుంబాన్ని ఆదరించింది. ఎంత చేసినా రుణం తీర్చుకోలేం. టిడిపి అధికారంలోకి వచ్చిన గతంలో చేసిన దాని కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామని చెప్పారు. హంద్రీనీవా పనులు పూర్తి చేసి అనంతపురం లో సాగు, తాగు నీటి అవసరాలు తీరుస్తామన్నారు. టిడిపి కార్యకర్తల్ని వేధించిన ఎవరిని వదిలి పెట్టనని హెచ్చరించారు.

# ఇదీ.. దమ్ము అంటే !

(మొదటిపేజి తరువాయి)

ఇంతకుముందే పిలుపునిచ్చారు. అందుకనుగుణంగా చంద్రబాబు తానే ముందుగా శ్రీకారం చుట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన ఈ సరికొత్త సంప్రదాయం రాజకీయ యవనికపై సంచలనాలు నమోదు చేస్తోంది. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టిడిపి హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఏర్పాటైన పరిశ్రమల ముందు లోకేష్ స్వయంగా సెల్ఫీ దిగి విసిరిన సవాళ్లకు అధికార పార్టీ వైపు నుంచి ఇప్పటి వరకు ప్రతిస్పందన లేకుండా పోయింది. అసభ్య పదజాలాలు, ఫేక్ ప్రచారాలకు అలవాటు పడి పదే పదే ' దమ్ము ' గురించి మాట్లాడే అధికార పార్టీ నాయకులకు ఈ సెల్ఫీ ఛాలెంజ్ ఒక చెంపపెట్టు వంటిది. ఒకరకంగా చెప్పాలంటే నోరుతెరిస్తే చాలు ' దమ్ము ' అనే పదాన్ని పర్యాయపదంగా వాడే నాయకులకు ఈ సెల్ఫీ ఛాలెంజ్ లు దుమ్ము దులిపాయి. సెల్ఫీ ఛాలెంజ్ లకు సమాధానం చెప్పే ' దమ్ము ' అధికార పార్టీ నాయకులకు వుందా? అని క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజానీకం ప్రశ్నిస్తోంది. సెల్ఫీ ఛాలెంజ్ లకు సమాధానం చెప్పలేక అధికార పార్టీ ఆత్మరక్షణ లో పడింది. దాదాపు అన్ని నియోజకవర్గాల లోనూ ప్రతి గ్రామం నుంచి టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని చూపుతూ సెల్ఫీ ఛాలెంజ్ విసరాల్సిందిగా చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆ దిశగా సామాజిక మాధ్యమాలలో ఛాలెంజ్ లు హోరెత్తసాగాయి. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏ విధమైన అభివృద్ధి జరగటం లేదన్నది కేవలం ఆరోపణ గానే కాకుండా, ఆధార పూర్వకంగా ప్రజల ముందు ఉంచాలనే చంద్రబాబు వ్యూహం విజయవంతం అవుతున్న సూచనలు కన్పిస్తున్నాయి.

# ఎన్టీఆర్ ట్రస్ట్ నీడలో మౌనంగా ఎదిగిన మౌనిక

**2005లో హత్యకు గురైన తండ్రి ఎన్టీఆర్ ట్రస్ట్ లో చదువుకుని నేడు ఉన్నత శిఖరాలకు ఎదిగిన వైనం**

**యువనేతకు కృతజ్ఞతలు తెలిపిన మౌనిక**

**సంతోషం వ్యక్తం చేసిన నారా లోకేష్**



ఎన్టీఆర్ ట్రస్ట్ లో చదువుకుని, పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన ఓ విద్యార్థిని శింగనమల, గార్లదిన్నెలో యువగళం క్యాంప్ సైట్ వద్ద యువనేత నారా లోకేష్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపింది. తండ్రి చనిపోయిన తనను, తన కుటుంబాన్ని తెలుగుదేశంపార్టీ, నారా చంద్రబాబు నాయుడు ఆదుకున్నారని వివరించింది. ఎన్టీఆర్ ట్రస్ట్ వల్ల తన సోదరి, తాను ఉన్నత స్థానానికి చేరుకున్నామని పేర్కొంది. యువతి చెప్పిన మాటలకు నారా లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు. మరింత ఉన్నత స్థాయికి చేరుకుని, పదిమందికి దారిచూపేలా ఆలోచించాలని కోరారు. "అనంతపురంజిల్లా, బుక్కరాయసముద్రం మండలం, కేకే అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ ను ప్రత్యర్థులు 2005లో దారుణంగా హత్యకు గురయ్యారు. ఇతనికి నలుగురు ఆడపిల్లలు. వారిలో మూడవ కూతురు నాగమణి, నాల్గవ కూతురు మౌనికను తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్ లో చదివించారు. నాగమణి, మౌనిక ఎన్టీఆర్ ట్రస్ట్ లోనే చదువుకున్నారు. ఉన్నత విద్యను కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ సహకారంతో పూర్తిచేశారు. నాగమణి ఎన్టీఆర్ ట్రస్ట్ లోనే చదువుకుని హైదరాబాద్ లోని వివిడ్ మైండ్స్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారు. మౌనిక ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో చదివి నేడు ఎమ్మెస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశారు. వీళ్ల బాబయ్ కొడుకు వెంకటేష్ కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో చదివి బెంగళూరులోని క్రిక్ బజ్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తూ స్థిరపడ్డారు". తమ కుటుంబాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉన్నత స్థానానికి వెళ్లాయని చెప్పి, కృతజ్ఞతలు చెప్పేందుకు యువనేత నారా లోకేష్ ను కలిశానని మౌనిక వివరించింది.

# అన్నయ్యలా అండగా నిలుస్తా..చదివిస్తా..

**- కూలిపనులు చేస్తున్న ఆడపిల్లలకి నారా లోకేష్ భరోసా**



ఆ నిరుపేద తండ్రికి ముగ్గురు అమ్మాయిలు. పెద్దమ్మాయిని చదివిస్తున్నాడు. మిగిలిన ఇద్దరు పిల్లలు చదువు మానేసి తండ్రితోపాటే కూలీ పనులకి వెళ్లడం, కూల్ డ్రింక్స్ షాప్ నిర్వహించడంలో చేదోడుగా ఉంటున్నారు. మండే ఎండల్లో ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం, కమ్మూరు గ్రామానికి చెందిన పనకచర్ల రామలింగం జీవనపోరాటం ఇది. యువగళం పాదయాత్రలో రామలింగం కుటుంబం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసింది. పెద్ద బిడ్డ ఇంజనీరింగ్ చదువుతోందని, మిగిలిన ఇద్దరినీ చదివించే స్థోమత లేకపోవడంతో తనతోపాటు కూలీ పనులకి, జ్యూస్ షాపులో పనికి వస్తున్నారని రామలింగం లోకేష్ వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. నేను మీకు అన్నలా అండగా ఉండి చదివిస్తానంటూ లోకేష్ భరోసా ఇవ్వడంతో అమ్మాయిలు లిఖిత, గౌరీల ఆనందంతో ఎగిరి గంతేశారు. తన దృష్టికి వచ్చిన సమస్య అయినా, సహాయం అయినా నారా లోకేష్ అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు.



చైతన్యరథం

# జగనే రాష్ట్ర దరిద్రం



(మొదటిపేజీ తరువాయి)

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "జగనే మా నమ్మకం కాదు. జగనే మా భవిష్యత్ కాదు. జగనే రాష్ట్ర దరిద్రం. జగనే ప్రజలకు పట్టిన శని. జగన్ ఒక క్యాన్సర్ గడ్డ. ముందు ఎన్నికలు వస్తే ఈ శని విరగడ అవుతుంది. ఏ గ్రహాల చుట్టూ తిరిగినా కూడా జగన్ అనే శనివదలదు" అని విమర్శించారు. జగన్ కు ఈరోజే నేను సెల్ఫీ ఛాలెంజ్ విసిరాను. నెల్లూరులో పేదలకోసం బ్రహ్మాండంగా కట్టిన టిడ్కోఇళ్లముందు నిలబడి ఆ ఇళ్లు ఎందుకు పేదలకు ఇవ్వలేదని జగన్ ని నిలదీస్తున్నాను. అధికారంలోకి వచ్చాక ఎవరైనా పేదల్ని దృష్టిలోపెట్టుకొని పని చేయాలి. 2.50లక్షల ఇళ్లను టీడీపీప్రభుత్వం పూర్తిచేస్తే వాటి ని పేదలకు ఇవ్వడానికి మనసురాని రాక్షసమనస్తత్వం జగన్ ది. పేదలకోసం నిర్మిం చిన టిడ్కోఇళ్లు దయ్యాల కొంపలుగా ఎందుకు మార్చాడో జగన్ సమాధానం చెప్పాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ప్రజలకోసం, రాష్ట్రంకోసం ఏంచేసిందో నిలదీస్తూ మీరు కూడా సెల్ఫీ ఛాలెంజ్ లు విసరాలి. ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల్ని చైతన్యంచేయడానికి సెల్ఫీ ఛాలెంజ్ లు వినియోగించుకోవాలి అని పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్రంపై రూ.10.50 లక్షలకోట్ల అప్పులభారం మోపిన ఏకైక ముఖ్యమంత్రి జగనే. ప్రతి ఒక్కరిపై తలసరి అప్పు రూ.2లక్షలు ఉంది. మరోపక్క బాదుడేబాదుడు. నాలుగేళ్లలో 7సార్లు విద్యుత్ ఛార్జీలు, 3సార్లు ఆర్టీసీఛార్జీలు పెంచాడు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాడు. ఇంటిపన్నుతోసహా అన్నిపన్నులు పెంచాడు. ఆఖ రికి చెత్తపై పన్నువేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. సంక్షేమానికి బీజంవేసింది తెలుగుదేశంపార్టీ. పక్కాఇళ్లు, జనతావస్త్రాల పంపిణీ, రూ.2కే కిలోబియ్యం వంటి అనేకమంచిపథకాల్ని ప్రారంభించిన వ్యక్తి ఎన్టీఆర్. టీడీపీ ప్రభుత్వాల హయాంలో ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయని చెప్పారు. జగన్ ఇస్తున్నది 10 రూపాయలు.. లాక్కుంటున్నది 100రూపాయలు. జగన్ వచ్చాక ఖర్చులుపెరిగి, ప్ర జల ఆదాయం తగ్గింది. ప్రభుత్వానికి వస్తున్నఆదాయం ఎటుపోతోందో తెలియడం లేదన్నారు.

**2014-19 మధ్య భారీగా సంక్షేమ కార్యక్రమాలు**

దేశంలో ఎక్కడాలేనన్ని సంక్షేమ కార్యక్రమాల్ని టీడీపీప్ర భుత్వం 2014-19 మధ్య అమలుచేసిందని చంద్రబాబు చెప్పారు. చంద్రన్నబీమాద్వారా రూ.5లక్షలు అందించాము. రూ.200ల పింఛ న్ ని రూ.2వేలకు పెంచాము. పండుగల కోసం సంక్రాంతికానుక, రంజాన్ తోఫా అం దించాం. పేదలకడుపు నింపడానికి అన్నక్యాంటీన్లు. గ్రామాల్లో 25వేల కిలోమీటర్ల సీ సీరోడ్లు. విదేశీవిద్య కింద దళితులు, బీసీలకు ఆర్థికసాయం అందించినట్టు వివరించారు. తిరుమలలో గంజాయి, పులివెందులలో గన్ కల్చర్. రాష్ట్రంలో మద్యంఏరులై పారుతోంది. రూ.50లు అమ్మే నాసిరకం మద్యాన్నిరూ.200కి అమ్ముతున్నారు. వైసీపీనేతలే గంజాయిపండిస్తున్నారు. అక్రమమద్యాన్ని అమ్ముతున్నారు. గంజాయి నాసిరకం మద్యానికి వైసీపీనేతలు చిరునామాగా మారితే, వారికి తాడేపల్లి ప్యాలెస్ అండగా ఉంటోంది. జే బ్రాండ్ మద్యం అమ్మకాలతో దోపిడీకి శ్రీకారంచుట్టారు. ఇదేనా మద్యపాననిషేధం. మద్యం అమ్మకాలను తాకట్టుపెట్టి అప్పులు తీసుకొచ్చిన చేతగానిప్రభుత్వం జగన్ ప్రభుత్వం. మద్యంఅమ్మకాలు, నాసిరకం మద్యంపై ప్రశ్నించాడని పుంగనూరులో ఓం ప్రతాప్ అనే దళితయువకుడిని దారుణంగా చంపేశారు. అతని ఫోన్ కనిపించకుండా చేశారు. పోస్ట్ మార్టమ్ కూడా చేయకుండా అంత్యక్రియలు చేసే పరిస్థితికి వచ్చారు అని చెప్పారు. ఇసుక బంగారం కంటే ఖరీదైంది. పశ్చిమగోదావరి జిల్లాలో ఇసుక కాంట్రాక్ట్ పొందిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కి కప్పంకట్టలేక ఆత్మహత్య చేసుకున్నాడు. విశాఖపట్నంలో రూ.45వేలకోట్ల ఆస్తులుకబ్జాచేశారు. గెలాక్సీ గ్రానైట్,



నెల్లూరులోని సిలికాను ఎవరు దోచుకుంటున్నారు. 78 మంది సిలికా లీజుదారులపై రూ.300కోట్ల పెనాల్టీవేశారు. లీ జుదారులకు టన్నుకి రూ.100లుఇస్తూ, దాన్ని రూ.1485కు అమ్ముకుంటున్నారు. రూ.700 కుఅమ్ముతున్నట్టు లెక్కల్లో చూపుతూ జీఎస్టీ ఎగ్గొడుతున్నారు. రూ.3వే లకోట్ల సిలికా శాండ్ కుంభకోణంపై జగన్మోహన్ రెడ్డి సమాధానంచెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. గెలాక్సీ గ్రానైట్ ను నేను కాపాడితే, ఇష్టానుసారం దోచేస్తున్నారు. స్వర్ణ ముఖి నది ఇసుక చెన్నైకి, బెంగుళూరుకు ఎలాపోతోందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణపట్నంపోర్టుతో పాటు, చెన్నై పోర్టు రామాయపట్నం పోర్టులు ఇక్కడ అందుబా టులో ఉన్నాయి. మూడుపోర్టులతో మూడు విమానాశ్రయాలు ఏర్పాటుచేయాలని చూశాం. తిరుపతి, కావలి లో విమానాశ్రాయులు ఏర్పాటుచేసి చెన్నై విమానాశ్రయానికి అనుసంధానించి బ్రహ్మండమైన అభివృద్ధిచేయాలని భావించాం. తిరుపతిని హార్డ్ వేర్ హబ్ గా, నెల్లూరుని పోర్టు ఆధారిత కేంద్రంగా అభివృద్ధిచేసి, ఇక్కడ పిల్లలు బయ టకు పోకుండా ఉద్యోగాలు ఇవ్వాలని చూశామని వివరించారు. నెల్లూరు ధాన్యానికి దేశవ్యా ప్తంగా మంచిపేరుంది. నెల్లూరులో ధాన్యం కొనుగోళ్లు నిలిపే శారు. ధాన్యంకొన్నా రైతులకు డబ్బులు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**వైసీపీ నేతల అనుమతులు కావాలా?**

మంత్రికాకాణికి ల్యాండ్ మాఫియా, ఇసుకమాఫియా, లిక్కర్ మాఫియానే తెలుసు. 2014కు ముందు గోవా నుంచి చీప్ లిక్కర్ తెచ్చి అమ్మినవ్యక్తి, ఆఖరికి కోర్టులోని ఫైల్స్ ను మాయంచేసిన వ్యక్తికూడా మాట్లాడుతున్నాడు. సిగ్గు, భయంలేకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తూ భూములు నొక్కేస్తున్నాడు. పొదలకూరులో 300ఎకరాల భూమికొన్నాడు. వెంకటాచలం మండలంలో రూ.400 కోట్ల భూ కుంభకోణానికి పాల్ప డ్డాడు. చిల్లకూరులో ఈయన సాగించిన భూకుంభకోణం దెబ్బకు స్థానిక ఎమ్మార్వో బలిపశువు అయ్యింది. ఉదయగిరి నారాయణను వేధించి చంపేశారు. అతని మృతిపై ఎస్సీకమిషన్ కు, హ్యూమన్ రైట్స్ కమిషన్ కు ఫిర్యాదుచేసిన టీడీపీ నేతల్ని అభినందిస్తున్నాను. మరోఎస్సీ యువకుడిని టీడీపీనే కాపాడింది. రిజిస్ట్రేషన్ భూములు కొనడానికి, అమ్మడానికి వైసీపీనేతల అనుమతు లు కావాలా? అని చంద్రబాబు ప్రశ్నించారు. పలమనేరులో గ్రానైట్ వ్యాపారమంతా వైసీపీఎమ్మెల్యేదే. సత్యవేడు ఎమ్మెల్యే అక్కడి ఇసుకను చెన్నైకి తరలిస్తున్నాడు. కాళహస్తి ఎమ్మెల్యే పెద్దఎలుగుబంటి. ఆయనకు రూ.2వేలకోట్లఆస్తి ఉందంటే ఎక్కడి నుంచి వచ్చిందా అని నాకే అర్థంకాలేదు. స్వర్ణముఖిలో ఇసుకదోపిడీ. మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ ను భూమి కబ్జాచేయడం. రేణిగుం ట మండలం అనాసపల్లిలో ప్రభుత్వభూమి కబ్జాచేయడం. ఇవీఆయన ఘనతలుఅని ఆరోపించారు. జగన్ పెద్ద తిమింగలం. వైసీపీ ఎమ్మెల్యేలు చిన్నతిమింగలాలు. జగన్ మనపై 4గు రు పోలీసుల్ని పంపితే, మనకార్యకర్తలు 4వేలమంది వస్తారని వెల్లడించారు. హవాలాసొమ్ము తరలిస్తూ పట్టుబడిన వ్యక్తి కూడా నీతి, నిజాయితీ గురించి మాట్లాడ తాడు. గ్రానైట్



పరిశ్రమనుంచి అక్రమవసూళ్లు చేయడం, భూకబ్జాలు. సుబ్బారావు గుప్తా అనే వ్యక్తి ఒంగోలు ఎమ్మెల్యే చేసేదితప్పు అంటే అతనిపై తప్పుడుకేసులు పెట్టారు. ఆఖరికి గంజాయి కేసుపెట్టి వేధించారు. మనం ఏదో అవినీతిచేశామని జగన్ 4ఏళ్లుగా తవ్వుతున్నాడు. కొండను తవ్వితవ్వి ఎలుకను కాదుకదా, ఎలుకతోకలోని బొచ్చుకూడా పట్టుకోలేకపోయాడు అని ఎద్దేవ చేశారు. పుంగనూరు పుడింగి మంత్రి .. కాంట్రాక్టర్, గ్రానైట్, మైనింగ్, ఎర్రచందనం అన్ని దోపి డీలు అయనవే. ఇలానే రెచ్చిపోయి ఆటలాడేవారిని ఎవరినీ వదిలిపెట్టను. రేపు మేం రాగానే అందరినీ బోనుఎక్కిస్తాం. వైనాట్ కుప్పం అంటున్నారు.. కుప్పంలో లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తామని ఛాలెంజ్ చేసిచెబుతున్నాం. వైనాట్ పులివెందుల అని ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో నిరూపించాం. తల్లిని చెల్లిని ఏంచేశాడు. సొంత పిన్నమ్మ పుస్తెలు తెంపి, బాబాయ్ ని చంపి బాత్రూమ్ లో పడుకోబెట్టాడు అని ఆరోపించారు.

**రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానం**

రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం 3వస్థానంలోఉంది. దేశంలో రైతుల తలసరి అప్పు రూ.75వేలు అయితే, ఆంధ్రప్రదేశ్ లో రైతులతలసరి అప్పు రూ.2.45లక్షలకుచేరింది . కౌలురైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం 2వస్థానంలోఉంది. ఇన్నిజరిగినా రైతుల విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రశ్నించినవారిపై తప్పుడుకేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలకు రంగులేసి, విద్యాప్రమాణాలు దిగజార్చి, రాష్ట్రాన్ని 19వస్థానానికి దిగజార్చారు. 10వేలకోర్టు ధిక్కరణకేసులు ఈప్రభుత్వంపై ఉన్నాయి. రూ.64వేల కోట్లతో టీడీపీ ప్రభుత్వం 62ప్రాజెక్టులనిర్మాణంచేపట్టి, 24ప్రాజెక్ట్ లని పూర్తి చేసింది. నెల్లూరు సంగం బ్యారేజీ నిర్మాణం టీడీపీ పూర్తిచేస్తే జగన్ రిబ్బన్ కత్తిరించాడు. 5 సంవత్సరాల్లో రూ.8,291కోట్లు రాయలసీమలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు టీడీపీ ప్రభుత్వం ఖర్చుపెట్టింది. జగన్ నాలుగేళ్లలో రాయలసీమలో పెట్టిన ఖర్చు రూ.2వేల కోట్లు. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే నోరెత్తలేని అసమర్థుడు జగన్. రాయలసీమకు తెలుగుగంగ తీసుకొచ్చి, పెన్నా-కృష్ణా నదుల్ని అనుసంధానంచేసిన మహానుభావు డు స్వర్గీయఎన్టీఆర్. గోదావరి వరదనీరు 2,500టీఎంసీలు సముద్రంపాలు అవుతోం ది. ఆ నీటిని సక్రమంగా వినియోగించుకుంటే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది అని చంద్రబాబు వివరించారు. 2014లో గెలిచిన వెంటనే 7ముంపు మండలాలు ఏపీలోకలపాలని పట్టుబట్టి, ప్రధానితో మాట్లాడి సాధించాను. మండలాలు ఏపీలో కలపకపోతే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయననిచెప్పాను. తరువాత పోలవరం ప్రాజెక్ట్ ను 72శాతం పూర్తి చేశాం. పోలవరాన్ని పూర్తిచేసి, గోదావరి నీటిని కృష్ణానదికి అనుసంధానంచేసి, అదే నీటిని పెన్నానదికి తీసుకొచ్చేలా ప్రణాళికలు వేశాం. నాగార్జున సాగర్ నుంచి నల్లమ ల అటవీప్రాంతంలో ఒకటన్నెల్ తవ్వి, కృష్ణానీటిని బనకచెర్ల రిజర్వాయర్ కు తీసుకు రావాలని చూశాం. బనకచెర్ల నుంచి తెలుగుగంగద్వారా అన్నిప్రాంతాలకు నీళ్లు వచ్చేవని చెప్పారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు. రివర్స్ టెం డరింగ్ పేరుతో రాష్ట్రానికి ఉన్న సువర్ణ అవకాశాన్నినాశనంచేశాడు. ప్రజావేదికతో విధ్వంసపాలన ప్రారంభించి, ప్రతిఒక్కరినీ భయపెడుతున్నాడు. మాట్లాడేవారిపై, ప్ర శ్నించేవారిపై తప్పుడుకేసులుపెట్టి జైళ్లకు పంపుతున్నాడు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబంతో సహా బలవన్మరణానికి పాల్పడ్డాడు. డాక్టర్ సుధాకర్ ని చంపేశా డు. అందుకే జగన్ బిడ్డ పెద్ద క్యాన్సర్ గడ్డ అంటున్నాం."అని విమర్శించారు.

# గంజాయి వద్దు బ్రో.....

## - యువగళం పాదయాత్రలో లోకేష్, బాలకృష్ణ ల సందేశం



యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లు గంజాయి వద్దు బ్రో అంటూ ప్రచారం నిర్వహించారు. లోకేష్ పాదయాత్ర కి నందమూరి బాలకృష్ణ తో పాటు, నందమూరి యూత్ సంఘీభావం తెలిపి యాత్రలో పాల్గొన్నారు. గంజాయి వద్దు బ్రో అని రాసి ఉన్న క్యాప్ ధరించి యువత కు డ్రగ్స్ కి దూరంగా ఉండాలి అంటూ నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ లు సందేసమిచ్చారు. నందమూరి యువత, టీడిపి నాయకులు, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, టీడిపి కార్యకర్తలు, వాలంటీర్లు అందరూ గంజాయి వద్దు బ్రో అని రాసి వున్న టీ షర్ట్ లు, క్యాప్ లు ధరించి పాదయాత్రలో పాల్గొన్నారు. గంజాయి కి ఏపి కేర్ ఆఫ్ అడ్రస్ గా మారింది అంటూ గత 63 రోజులుగా నారా లోకేష్ డ్రగ్స్ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. జగన్ పాలనలో ఏపి గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా మారింది అంటూ లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఖరికి తిరుమలని సైతం వైసిపి గంజాయి మాఫియా వదలడం లేదు అంటూ లోకేష్ ధ్వజమెత్తారు. తిరుమలలో గంజాయి అమ్ముతున్నారు అంటే ఎంత దారుణమైన పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గంజాయి వలన యువత భవిష్యత్తు నాశనం అవుతుంది. తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో 40వేల కోట్ల రూపాయిలు విలువ చేసే గంజాయిని తగలబెడితే ఇప్పుడు ఏకంగా వైసిపి నాయకులు గంజాయి పంట వేస్తున్నారు అని ఆరోపించారు. పాదయాత్ర లో ఉండగా చంద్రగిరిలో ఒక తల్లి వచ్చి తన కుమార్తె గంజాయికి బానిస అయ్యింది అని చెప్పింది. ఆ సంఘటన నన్ను కలచివేసింది అని లోకేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే గంజాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చెయ్యాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. టీడిపి హయాంలో పెట్టిన డిఎడిక్షన్ సెంటర్లు కూడా వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. యువత అంతా డ్రగ్స్, గంజాయి కి దూరంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. టీడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వైసిపి గంజాయి మాఫియా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.























చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో యథేచ్ఛగా గంజాయి, డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోయింది. బహిరంగ ప్రదేశాల్లో అక్రమ మద్యం నిర్మూలన చేపట్టాల్సిన ఎక్సైజ్, ఎస్.ఈ.బి అధికారులు ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారు.

- గన్ని కృష్ణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## మాదక ద్రవ్యాలు నియంత్రించి యువత భవిష్యత్తు కాపాడండి

- తెలుగుయువత విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్యబాబు



మాదక ద్రవ్యాలు నియంత్రించాలని కోరుతూ విజయనగరం కార్పొరేషన్లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట తెలుగుయువత విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్యబాబు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. వేమలి చైతన్యబాబు మాట్లాడుతూ 151 సీట్లతో వైఎస్సార్సీపీకి ప్రజలు అధికారం కట్టబెడితే , వైఎస్సార్సీపీ ప్రభుత్వం కారణంగా విద్యార్థులు యువత భవిష్యత్తు కోల్పోయిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న జగన్, ఇప్పటికీ 3 లక్షల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా మోసం చేస్తున్నారని, కొత్త పరిశ్రమలు తీసుకొనిరాక పోగా, చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన 17 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తరిమారని, తద్వారా 34లక్షల ఉద్యోగాలను ఆంధ్రప్రదేశ్ యువత కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్రమంత్రి నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో గత మూడేళ్ల లో 21,575 మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని, మాదక ద్రవ్యాల కారణంగా ఒక్క 2021 లోనే 571 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఉపాధి లేకపోవడంతో విద్యార్థులు, యువత మత్తుకు బానిస అవుతున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టాలని , లేని పక్షంలో తెలుగుయువత ఆధ్వర్యంలో ఎన్ని పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేస్తున్న జగన్

- 6వ రోజు సామాజిక న్యాయ చైతన్య యాత్రలో తెనాలి శ్రావణ్ కుమార్





తాడికొండ నియోజకవర్గ ప్రజలకు నేను వున్నా అంటూ వారి సమస్యలు తెలుసుకొంటూ, రాబోయే ఎన్నికల్లో వచ్చేది మన తెలుగుదేశం ప్రభుత్వమే అని భరోసా కల్పిస్తూ గుంటూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. వారు చేపట్టిన సామజిక న్యాయ చైతన్య పాదయాత్ర 6వ రోజు ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరు లో మొదలై బేతపూడి గుండాలపాడు మునగపాడు మీదగా పొనుగుపాడు చేరింది. ప్రతి గ్రామం లోని ప్రజలు పెద్దఎత్తున పాల్గొని వారి పాదయాత్రకు మద్దతుగా ఈ పాదయాత్రలో పాల్గొన్నారు నేడు శ్రావణ్ పాదయాత్రకు నరసరావుపేట నియోజకవర్గఇంచార్జ్ చదలవాడ అరవింద్ పాల్గొని మద్దతు తెలిపారు.

## మరో కొత్త డ్రామాకు తెర తీసిన జగన్

- రాష్ట్ర ఐ.టి.డి.పి కార్యదర్శి తుమ్మల చైతన్య



రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తన ఓటమి కళ్ళముందు కనబడటంతో ప్రజల్ని మభ్యపెట్టడానికి మరోసారి కొత్త డ్రామాకి తెర తీశారని రాష్ట్ర ఐ.టి.డి.పి కార్యదర్శి తుమ్మల చైతన్య మండిపడ్డారు. సొంత తల్లి, చెల్లి, పార్టీ ఎమ్మెల్యేలే జగన్‌రెడ్డిని నమ్మలేని దుస్థితిలో... జగనన్నే నమ్మకం - జగనన్నే భవిష్యత్తు అంటూ ప్రచారం మొదలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవా రం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో చైతన్య మాట్లాడుతూ, సొంత పార్టీలోని నేతలతో పాటు ప్రజల్లో తిరుగుబాటు రావడంతో మరోసారి సెటిమెంట్ డైలాగులు చెబుతూ జగన్ పేదప్రజల్ని బురిడి కొట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, సైకో జగన్‌ని ఎప్పుడు వదిలించుకుందామా అని జనం కోటి ఆశలతో ఎదురుచూస్తున్న తరుణంలో జగనన్నే నమ్మకం -జగనన్నే భవిష్యత్తు అంటూ చెబితే నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. తనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపెట్టుకునేందుకు పార్టీ కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు ఖర్చు చేయడం దారుణమన్నారు. సంక్షేమం ముసుగులో పేదలను మాయ చేస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప సాధించిందేమిటో చెప్పాలి.రాష్ట్ర ప్రజలు సైకో పోవాలి - సైకిల్ రావాలి అనే నినాదంతో ఉన్నారని, ఎన్ని పిల్లి మొగ్గలు వేసిన వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## జగన్ పాలనలో నవ్యాంధ్ర నాశనమైంది : జీవి ఆంజనేయులు



ఆంధ్రప్రదేశ్ గంజాయి, మాదకద్రవ్యాలకు కేరాఫ్‌గా మారిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జి.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి మత్తులో యువత భవిష్యత్తు సర్వనాశనం అవుతోంది. ఆఖరికి అందరి ఆరాధ్య కలియుగ దైవక్షేత్రం తిరుమలను కూడా ఈ సైకో గంజాయికి అడ్డాగా తయారు చేశాడంటే రాష్ట్రంలో ఎంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం అవుతున్నాయన్నారు. గంజాయి మాఫియా లేని రాష్ట్రం కావాలంటే మళ్ళీ తెలుగుదేశం అధికారంలోకి రావాలని ఆయన అన్నారు.

## గంజాయాంధ్రప్రదేశ్‌గా మారిన నవ్యాంధ్రప్రదేశ్ : రావిపాటి సాయికృష్ణ



జగన్ పాలనలో నవ్యాంధ్రప్రదేశ్ కాస్తా గంజాయాంధ్రప్రదేశ్‌గా మారిపోయిందని, దేశవ్యాప్తంగా ఎక్కడ గంజాయి పట్టుబట్టిన దాని మూలాలు ఏపీలో ఉండటం బాధాకరమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిని తరిమికొట్టాలని నినదిస్తూ శుక్రవారం గుంటూరు నగరంలోని పార్టీ కార్యాలయం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్‌లోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణా మాట్లాడుతూ జగన్ సీఎం అయిన తర్వాత రాష్ట్రంలో యువత విచ్చలవిడిగా గంజాయి వినియోగిస్తున్నారని పల్లెలకు కూడా గంజాయి పాకిందన్నారు. కొందరు వైసీపీ నేతలు సైతం గంజాయి సాగు, రవాణాకు సహకరిస్తున్నారని గంజాయి మాఫియాకు అధికారులు సైతం కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సమాజం నుంచి గంజాయిని వెంటనే బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

## వైబివిని ఆత్మీయంగా సత్కరించిన అరకు గిరిజన సర్పంచులు, ఎంపీటీసీలు



ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్‌ల ఉత్తరాంధ్ర ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు ప్రాంతంలోని, పద్మాపురం గ్రామం వెళ్లిన పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్‌ని గిరిజన ప్రాంత సర్పంచులు మరియు ఎంపీటీసీలు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మీ అందరి ఆదరాభిమానాలు చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల హక్కులను ఈ రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని, కావునా రాష్ట్రంలోనున్న 12,918 మంది సర్పంచులు అందరూ ఏకతాటిపైకి వచ్చి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు చేసి మన నిధులు, విధులు, అధికారాలను సాధించుకోవాలని రాజేంద్రప్రసాద్ అన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> పేదలకు మేలు జరుగుతుందన్న ఆశ టిడిపితో పాటు ఇతర పక్షాల నాయకులకు కూడా నమ్మకం పోయింది. రోజులు గడుస్తున్న కొద్దీ జగన్ మారీచ జిత్తులతో ప్రజలను మోసం చేస్తున్నాడు.
>
> - జి దీపక్‌రెడ్డి, టిడిపి ఎమ్మెల్సీ



# టిడిపితోనే బీసీల సాధికారత సాధ్యం

- రాజమండ్రిలో విలేకరులతో మాట్లాడిన సుబ్రహ్మణ్యం



తెలుగుదేశం పార్టీ తోనే బీసీల సాధికారత సాధ్యమని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. రాజమండ్రిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీత కార్మికులుగా ఉన్న శెట్టిబలిజ, గౌడ ,ఈడిగ, శ్రీశయన, యాత కులస్తులు అందరూ ఒక సాధికారిక కమిటీగా ఏర్పడ్డామని చెప్పారు. ఈ ఐదు కులస్తుల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పలు అంశాలను పొందుపరుస్తామన్నారు. తద్వారా గీత వృత్తుల వారు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. టిడిపి ఎప్పుడూ బీసీల కు అండగా ఉంటుందన్నారు. అటు వైసీపీ ప్రభుత్వం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని. ఒక్క రూపాయి కూడా కార్పొరేషన్లకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాందీ షాపులను ప్రైవేటు పరం చేసి, 25% బ్రాందీ షాపులను గీత కులాల వారికి కేటాయిస్తామన్నారు. అలాగే కేంద్రంలో బీసీలకు మంత్రిత్వ శాఖతో పాటు బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడానికి మానిఫెస్టోలో పెడతామన్నారు.

# టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించని పక్షంలో దీక్ష చేపడతాం : బడేటి చంటి



టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందించని పక్షంలో ఈ నెల 17వ తేదీన 12 గంటల పాటు దీక్ష చేయనున్నట్లు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి హెచ్చరించారు. ఏలూరు పోనంగి రోడ్డులో నిర్మించిన ఎన్టీఆర్ టిడ్కో గృహాలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కోట్లాది రూపాయల నిధులతో నిర్మించిన టిడ్కో గృహాలు పర్యవేక్షణ లేక పాడైపోవడాన్ని చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడ్కో గృహాలను కక్ష సాధింపు చర్యగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసి లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేయటం దారుణమని ధ్వజమెత్తారు. దాదాపు 6500 ఇళ్లు నిర్మిస్తే నాలుగేళ్ల పాటు వాటి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా మాయమాటలతో మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. కేవలం 2,200 ఇళ్లు మాత్రమే లబ్ధిదారులకు ఇస్తామని, మిగిలిన వారికి జగనన్న ఇళ్ళ కాలనీలలో ఇస్తామని ప్రభుత్వం ప్రగల్భాలు పలికిందన్నారు. పేదలకు మేలు జరుగుతుందన్న ఆశతో టిడిపి తో పాటు ఇతర ప్రతి పక్షాల నాయకులు కూడా నమ్మడం జరిగిందన్నారు. అయితే రోజులు గడుస్తున్నా జగన్మోహన్ రెడ్డి తన మారీచ జిత్తులతో ప్రజలను మోసం చేస్తున్నారు తప్ప లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపును చేయలేకపోయారని బడేటి చంటి మండిపడ్డారు. ఈనెల 14వ తేదీ అంబేద్కర్ జయంతి లోపు ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్పష్టంగా ప్రకటించని పక్షంలో 17వ తేదీన 12 గంటల దీక్షకు తానే స్వయంగా రంగంలోకి దిగుతున్నట్లు స్పష్టం చేశారు. లబ్ధిదారులు, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన కోరారు .

# అమరావతిని ఆపేయ్యాలనే జగన్ కుట్ర : బండారు



రాష్ట్రానికి రాజధాని లేకుండా అమరావతిని ఆపేయ్యాలని జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం రావులపాడు గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి మరియు రచ్చబండ కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధానితో జగన్ ఆటలు ఆడుతున్నారని అన్నారు.ఈ దుశ్చర్యలు భరించలేక రాష్ట్ర ప్రజలంతా ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని బయటకు చెప్పడానికి భయపడు తున్నప్పటికీ, రానున్న ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో డిసైడ్ అయిపోయారని అన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ కు భిన్నంగా కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్ల అభ్యర్థనతో 24 గంటల వ్యవధిలో 1100 చిల్లర ఎకరాల భూమిని జగనన్న ఇళ్ల స్థలాల పంపిణీకి సి ఆర్ డి ఏ కమిషనర్ శ్రీలక్ష్మి కేటాయించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు కడుపుమంటతోనే ఇదంతా చేస్తున్నారు. సుప్రీంకోర్టులో రాజధాని కేసు వాదించడానికి వందల కోట్లు వెచ్చించి న్యాయవాదులను నియమించుకొని, కేంద్ర పెద్దల కాళ్లు పట్టుకొని కూడా తమ పంతాన్ని నెగ్గించుకోలేకపోయామనే అక్కసుతోనే రైతులను వేధించాలనే ఉద్దేశ్యంతోనే రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్‌కు భిన్నంగా ఎటువంటి నిర్ణయాలను తీసుకో రాదని ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది.

## బడుగువానిలంక గ్రామం నుండి టిడిపిలోకి భారీ చేరికలు



టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి నియోజకవర్గంలో రోజు రోజుకి ప్రజాదరణ పెరుగుతుంది. ప్రతి రోజూ ఏదో గ్రామం నుండి వివిధ పార్టీల నుండి కార్యకర్తల చేరికలు జరుగుతూనే వున్నాయి. ఈ క్రమంలోనే నిన్న రాత్రి ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్రంలో చంద్రబాబునాయుడి నాయకత్వం ప్రజలు కోరుకుంటున్నారని అందుకే ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరుగుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో స్వల్ప మెజారిటీ ఓటమి చెందినా, ఎమ్మెల్యే కాకపోయినా, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తి విజయం సాధించారని, కొత్తపేట నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని సత్యానందరావు అన్నారు. నియోజకవర్గంలో నాకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక రకరకాలుగా పుకార్లు పుట్టిస్తున్నారని అన్నారు. పూర్తి సమాచారంతో చెపున్నా కొత్తపేట నియోజకవర్గ టిక్కెట్టు తెలుగుదేశం పార్టీకేనని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొత్తపేట నియోజకవర్గంలో టిడిపి విజయ ఢంకా మోగిస్తుందని సత్యానందరావు ధీమా వ్యక్తం చేసారు.

## ఆరిమిల్లి ఆధ్వర్యంలో ఇంచార్జులతో సమావేశం



తణుకు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు టిడిపి కార్యాలయంలో 18 నుంచి 34 వార్డుల క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వహించ డమైనది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్లు డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, తెలుగుదేశం పార్టీ నరసాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంత్రిరావు బాబు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నండూరి రామనుజం, టిఎన్‌టియూసీ పార్లమెంట్ అధ్యక్షులు గంటి రామకృష్ణ, తెలుగు మహిళా టౌన్ అధ్యక్షురాలు కుప్పాల ఇందిరాదేవి, కార్యదర్శి తణుకు రేవతి మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడిశలేరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలం వడిశలేరులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రంగంపేట మండల నాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



తప్పుడు హామీలు, అబద్ధాలతో మరోసారి జనాలను మోసం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ రెడీ అయ్యారు. తనకు ఆర్థిక బలం లేదని చెప్పుకుంటున్న జగన్ దేశంలోనే అత్యంత ధనవంతుడు ఎలా అయ్యారు? - బొండా ఉమ, మాజీ ఎమ్మెల్యే

## నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్: నక్కా ఆనంద్‌బాబు

ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాము. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాను అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగులను నట్టేట ముంచాడని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు లేవు ఉన్న పరిశ్రమలు తన్ని తరిమేశాడు ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల పరిస్థితి ప్రశ్న అధికంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు సుమారు ఇప్పుడు వరకు 21,000 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే చాలా బాధాకరమైన విషయం. ఒక నివేదిక ప్రకారం 2019 ఏప్రిల్ నాటికి 4% ఉన్న నిరుద్యోగిత 2022 డిసెంబర్ నాటికి 7.7% కి పెరిగింది అంటే వీరి చేతగానితనం మనకు అర్థమవుతుంది. టిడిపి హయాంలో5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని స్వయంగా మీ మంత్రి శాసనసభలో చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణం ద్వారా 15 లక్షల ఉద్యోగాలకు తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుడితే జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చి అమరావతిని నిర్వీర్యం చేశాడు. తెలుగుదేశం పార్టీ హయాంలో డీఎస్సీ నిర్వహించి సుమారు 18 వేల టీచర్ల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తాను అని చెప్పి బూటకపు వాగ్దానాలు చేసే అధికారులకు వచ్చిన



జగన్మోహన్ రెడ్డి ఎన్ని టీచర్ల పోస్టులు భర్తీ చేశాడో చెప్పాలి. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా అనేకమంది నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగ కల్పన నాడు మేం చేసాం నేడు జగన్మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ ను పూర్తిగా నిర్వీర్యం చేశాడని అన్నారు.

## జగన్ చెప్పేవన్నీ అవాస్తవాలే: ఆలపాటి



ముఖ్యమంత్రి చిలకలూరిపేటలో పర్యటనలలో అన్నీ అవాస్తవాలే చెప్పారని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. కుట్రలు, కుయుక్తులు తెలియవంటూ గొప్ప అబద్దాలు చెప్పారు. కుయుక్తులు తెలియకపోతే వివేకా హత్యపై ఎందుకు మాట మార్చారు అని ప్రశ్నించారు. జగనన్న మా భవిష్యత్ అంటూ కొత్త తరహా మోసానికి వైసీపీ నేతలు వస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ తీరు మారి పోయింది. రాష్ట్రంలో యువ శక్తికి అవకాశాలు లేకుండా చేశారు. రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నిలబెట్టుకున్నావా అని అడిగారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధరలు, పంటల భీమాలో ఒక్కటైనా అమలు చేశావా? మద్య నిషేధం పై చెప్పిన మాటలు ఎక్కడికి పోయాయి? కల్తీ మద్యం విక్రయింది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.



జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 277 రోజులు గా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్‌లో అన్నదాన మహా యజ్ఞం. జగ్గయ్యపేట ఎస్‌జిఎస్ కాలేజీ మాజీ సెక్రెటరీ గోనుగుంట్ల నాగేశ్వరరావు ధర్మపత్ని శారదాంబ పేరున వారి కుమారులు గోనుగుంట్ల నాగ ప్రభాకర్ రావు కోడలు ఛాయాదేవి వారి కుటుంబ సభ్యులు అన్నా క్యాంటీన్ లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. 'ఇదేం ఖర్మ మన గురజాలకి'

వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల్లో వైసీపీ వాళ్ళు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి, ప్రజలకు వైసీపీ వారు చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను తెలియజెప్పి, ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచి వెన్ను తట్టి మేమున్నాం అంటూ గట్టి భరోసా ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన నూతన కార్యక్రమం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా సోమవారం దాచేపల్లి టౌన్, 12వ వార్డులో గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు



గారి అధ్వర్యంలో గురజాల టౌన్ లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి" ప్రోగ్రాంని నిర్వహించడం జరిగింది.



తిరువూరు పట్టణం మధిర రోడ్డు ఆర్‌సిఎం చర్చి ఫాథర్ విజయకుమార్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏర్పాటు చేసిన పరిశుద్ధ శిలువ మార్గంలో భాగంగా తిరువూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శావల దేవదత్ పాల్గొన్నారు.

## జగన్ చెప్పేదొకటి చేసేది మరొకటి: గద్దె రామ్మోహన్



ఫించను పొందడానికి అర్హులైన వారికి చిన్న పాటి కారణాలు చూపించి ఫించను తొలించిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిదేనని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఫించను తొలగించిన రోజు నుంచి ఫించను దారులకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ కోకోకోలా వారి వీధి చివర కొండప్రాంతంలో గురువారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెల్సుకున్నారు.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ ప్రజాశక్తి నగర్ నందు సెంట్రల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు "ప్రజలపై వైసీపీ ప్రభుత్వం వేసిన చెత్త పన్నును కట్టవద్దు" అని ప్రజలకు భారం గా ఉన్న చెత్త పన్నును టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్న బొండా ఉమన్న మాటగా ప్రజలకు వివరించడానికి ప్రజాశక్తి నగర్ కళ్యాణ మండపం నుండి 26వ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రజలు వారి సమస్యలు తెలపటం జరిగినది. నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని తాకుతున్నాయని ,కరెంటు ఆస్తి పన్ను గతంలో ఎన్నడూ లేనివిధంగా చెత్త పన్నులు పెంచారని వాపోయారు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ,ప్రభుత్వ పథకాలు సరిగా అందడం లేదని దోమల సమస్య అధికంగా ఉండటం వలన విషజ్వరాలు వ్యాప్తి చెందినా పట్టించుకునే నాధుడు లేడని, బీసీలకు ఈ ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా అందడం లేదని అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ దుశ్చర్యలు భరించలేక రాష్ట్ర ప్రజలంతా ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. బయటకు చెప్పడానికి భయపడుతున్నప్పటికీ, రానున్న రోజుల్లో ఎవరికి ఓటు వేయ్యాలో ప్రజలు డిసైడ్ చేసుకున్నారు.

- ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్

# బీసీలు కాలర్ ఎగరేసి తిరగాలంటే టిడిపి రావాల్సిందే : కొల్లు రవీంద్ర





బీసీలు కాలర్ ఎగరేసి తిరగాలంటే టీడీపీ రావాల్సిందే నని, బీసీల అభివృద్ధికి ఉప కులాల ఐక్యత అవసరమని తెలుగుదేశం పార్టీ బీసీ సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో శెట్టిబలిజ, గౌడ, శ్రీశయన,ఈడిగ యాత కులాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బీసీ సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, అంగర రామ్మోహన్ రావు, మాజీ ఎం.ఎల్.సి ఆదిరెడ్డి అప్పారావు, టి.డి.పి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్, మాజీ ఎం.ఎల్.ఏ లు పెందుర్తి వెంకటేష్ రామకృష్ణా రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడు తూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారం చేపట్టిన ప్పటి నుండి బీసీల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయిందని అన్నారు. చంద్రబాబు తీసుకొచ్చిన అనేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను జగన్‌రెడ్డి దారి మళ్లించార న్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి బీసీలను రాజకీయంగా అనగదొక్కే ప్రయత్నం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించే ప్రతి వారిని అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ సమయంలో బీసీ కులాలు అంతా ఏకమై వై.సి.పి అరాచకపాలనకి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, సర్దార్ గౌతు లచ్చన్న, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు వంటి మహానుభావులు బీసీలను ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ, గౌడ, శ్రీశయన,ఈడిగ యాత కులాలు ఐక్యత అవసరమన్నారు. బీసీ కులాలకు చట్టసభల్లో తగినంత ప్రాధాన్యత దక్కాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బీసీ సాధికార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురు మూర్తి మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు బీసీలను ఆర్థికంగా, సామాజికం గా, రాజకీయంగా ఉన్నత స్థానాల్లో ఉంచితే.. జగన్ రెడ్డి బీసీలను అనగదొక్కడమే ధ్యేయంగా పాలన సాగిస్తు న్నారు. సంక్షేమం, అభివృద్ధి మృగ్యం అయిపోయింది. సైకో జగన్ రెడ్డిని ఓడించి.. సైకిల్ ని గెలిపిస్తేనే బీసీల అభివృద్ధి సాధ్యం అన్నారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఉపకులాల వారీగా నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల నాటికి అన్ని కులాలను ఏకం చేసి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సాధికార కమిటీ సభ్యులకు బిసి ఫెడరేషన్ చైర్మన్ కొల్లు రవీంద్ర దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, టి.డి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి శేషు, శ్రీశయన సాధికార సమితి కన్వీనర్ వెంకటేష్ బాబు, ఈడిగ సాధికార సమితి కన్వీనర్ అమర్ గౌడ్, యాత సాధికార సమితి కన్వీనర్ శ్రీనివాస్, అమలాపురం శెట్టిబలిజ సాధికార కమిటీ కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, రాజోలు ఎం.పి.పి కేతా శ్రీను, సొంటి శివరాం ప్రసాద్ పామర్తి కిషోర్ బాబు వంకా మల్లిబాబు, పంపన బుజ్జి, సాధికార కమిటీ రాష్ట్ర డైరెక్టర్లు గుడాల శ్రీనివాస్, సూర్యనారా యణ, చొల్లంగి వీరబాబు, పెంకే వెంకటేష్, కాకరపల్లి చలపతి రావ్, జుత్తుక కృష్ణ, కిత్తపేట మాజీ జెడ్పిటిసి రెడ్డి రామ కృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బహుజన సాహిత్య అకాడమీ పోస్టర్‌ను ఆవిష్కరించిన వైబివి రాజేంద్రప్రసాద్



బహుజన సాహిత్య అకాడమీ 3వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాన్ఫరెన్స్ మరియు నేషనల్ అవార్డ్స్ 2023 ప్రధానోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఉయ్యూరులోని ఆయన కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్, ఇతర తెదేపా నాయకులు ఆవిష్కరించారు. ఆదర్శవంతమైన సమాజం, విశాల భావాల వ్యక్తిత్వానికి ప్రేరణ ఇచ్చేది అభ్యుదయ సాహిత్యమని వై.వి.బి. రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. అటువంటి సాహిత్యం, కళల ప్రోత్సాహంతో జన చైతన్యానికి కృషి చేస్తున్న బహుజన సాహిత్య అకాడమీ సేవలు ప్రశంసనీయ ్యమని ఆయన అన్నారు. అనంతరం వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వ్యక్తులలోని మానవీయతను సమాజం పట్ల బాధ్యతలను గుర్తు చేయటంలోనూ అభ్యుదయ సాహిత్యం చైతన్యవంతమైన కళలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. సేవా భావాల నుండి ఉత్తమ సంస్కారం వరకు మంచి వ్యక్తిత్వానికి స్ఫూర్తినిచ్చే కళా - సాహిత్యం వైపు యువత దృష్టి సారించాలని రాజేంద్రప్రసాద్ సూచించారు. అభ్యుదయ సాహిత్యంతో పాటు సమాజ సేవకులు ప్రోత్సహించే కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న బి.ఎస్.ఏ. సంస్థ ఉయ్యూరులో తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహుజన సాహిత్య అకాడమీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 14 సాయంత్రం 5 గంటలకు స్థానిక బైపాస్ రోడ్ అయ్యప్ప స్వామి గుడి సమీపంలోని గ్రీన్ ల్యాండ్ రిసార్ట్స్ ప్రాంగణంలో బి.ఎస్.ఏ. స్టేట్ కాన్ఫరెన్స్‌తో పాటు వివిధ రంగాల్లో విశిష్ట సేవలంది ంచిన వ్యక్తులను అవార్డులతో సత్కరించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సగర సాధి కార అధ్యక్షులు జంపన శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజుల పాటి ఫణి, ఆకునూరు సర్పంచ్ గోలి వసం త కుమార్, చలపాటి శ్రీను, బిఎస్ఏ ప్రతిని ధులు ఖలీల్ రెహ మాన్, నారగాని రజిని, కోలా దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

## మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ తెనాలి మండల పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కేశన కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ పాలనలో సామాన్య మానవుడు అధిక ధరలతో కుటుంబాన్ని ఎలా బ్రతికించాలో తెలియని అయోమయంలో ఉన్నారని అటువంటి వారికి ధైర్యం కల్పించి రానున్నది చంద్రన్న పాలన అని ధరలు తగ్గుతాయని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.



తెనాలి పట్టణం 13వ వార్డులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకొంటూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ధర్మవరంలో గతంలో ఎప్పుడూ లేనంత కొత్త ఉత్సాహం పార్టీలో కనిపిస్తోంది. నాయకత్వ లేమితో ఇబ్బంది పడుతున్న ధర్మవరం నియోజకవర్గంలో శ్రీరామ్ రాకతో పార్టీ శ్రేణుల్లో కొంత ధైర్యం వచ్చింది. - పరిటాల సునీత, మాజీ మంత్రి

# నాలుగేళ్లలో జగన్ మద్యం దోపిడి రూ.41 వేల కోట్లు: జి. నరసింహ యాదవ్



"కాపురాల్లో మద్య చిచ్చు పెడుతుంది, మానవ సంబంధాలు ధ్వంసమై పోతున్నాయి. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం. మద్యాన్ని 5 స్టార్ హొటల్స్ కి మాత్రమే పరిమితం చేస్తాం". అని 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ హామీ ఇచ్చారని, "మద్య నిషేదం చేసే ఓటు అడుగుతాను" అని జగన్ రెడ్డి అన్నారని, నాడు మద్యపాన నిషేదం అన్న జగన్ రెడ్డి నేడు అక్రమ సంపాదన కోసం మాట తప్పి మడమ తిప్పి తన బినామీల చేత నాసిరకం మద్యం తయారు చేయించి ప్రజల ధన, మాన, ప్రాణాల్ని హరిస్తున్నాడని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే నేషనల్, ఇంటర్నేషనల్ మద్యం బ్రాండ్లు రద్దు చేసి, తన బినామీలు, వైసీపీ నేతలకు చెందిన డిస్టిలరీల్లో తయారైన నాసిరకం మద్యం విక్రయించి వేల కోట్లు దండుకుంటున్నారు. నాసిరకం మద్యం త్రాగిన వారి నాడీ వ్యవస్థ దెబ్బతిని తల తిరగడం, శరీరం మొత్తం మెలికలు తిరగడం, వాంతులు, మానసిక గందరగోళానికి గురయ్యే విషరసాయనాలు ఉన్నట్లు చెన్నైలోని ఎస్ జి ఎస్ ల్యాబ్ పరీక్షల్లో వెల్లడైంది. నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతున్నారు, మద్యం మత్తులో అత్యాచారాలు, గ్యాంగ్ రేప్ లు, హత్యలు పెరిగాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా లోక్సభ సభ్యులకు ఇచ్చిన సమాధానం ప్రకారం మహిళలపై 52 వేల నేరాలు జరిగాయి. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్కి అనుమతి ఇవ్వకుండా నగదు లావాదేవీల్లో గోల్ మాల్ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు వెళ్లాల్సిన ఆదాయం రూ.28 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్కి మళ్లిస్తున్నారు. దీనికి తోడు మద్యం డిస్టలరీల్లో కమీషన్లలో మరో రూ.13,500 కోట్లు... మొత్తం కలిపి రూ.41,500 కోట్లు తాడేపల్లి ప్యాలెస్ దోచుకున్నది. జగన్ రెడ్డి పాలనలో 1 జూన్ 2019 నుంచి మార్చి 2023 వరకు రూ. 94,240 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ప్రభుత్వ లెక్కల్లో చూపారు. కానీ వాస్తవంగా రూ.1,22,000 కోట్లు విలువ కలిగిన మద్యం అమ్మారు (ప్రభుత్వ లెక్కల్లో చూపని మద్యం అమ్మకాలు కలిపి). మద్యంపై ఎక్సైజ్ డ్యూటీ ద్వారా 2019-20 నుంచి 2022-23 వరకు నాలుగేళ్లలో మరో రూ.49 వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. మద్యంపై వచ్చే ఆదాయాన్ని 15 ఏళ్లకు తాకట్టు పెట్టి ఇప్పటికే రూ.33 వేల కోట్లు అప్పులు తెచ్చి బ్యాంకులకు మందుబాబులను కుదువ పెట్టారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి మందుబాబుల సంపాదనంతా లాక్కుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మద్యంషాపులు 2,934 మరియు మద్యం మాల్స్ 300 మొత్తం కలిపి 3,234 నడుస్తున్నాయి. వీటితో పాటు మెబైల్ బెల్ట్ షాపులు 3 లక్షలకు పైగా వైసీపీ నేతలు నడుపుతున్నారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి దండుకున్న కమీషన్ రూ.41 వేల కోట్లు. మద్యం కొనుగోలు, అమ్మకాలలో మూడున్న రేళ్లలోనే జగన్ రూ.41 వేల కోట్ల కమిషన్లు కొట్టేశారని అన్నారు.



సిరివెళ్ల పట్టణంలోని 15 వ వార్డులో రాష్టానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.



వెలుగోడు పాత తెలుగుపేట, చాకలి పేటలకు చెందిన 120 వైసిపి కుటుంబాలు తెలుగు బుడ్డన్న, తెలుగు రమణ, చాకలి నాగస్వామి, ఎల్ల శేషులుల ఆధ్వర్యంలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి.



## గంజాయి కేరాఫ్ ఆంధ్రప్రదేశ్

గంజాయికి కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్ మారిందని.. నాలుగేళ్లలో జగన్‌రెడ్డి మద్యం దోపిడీ రూ.41వేల కోట్లు అని టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్ ఆరోపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో 22కేజీల గంజాయి దొరకడం రాష్ట్ర పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి రాగానే మూడు దశల్లో మద్యాన్ని నిషేదిస్తామన్న సీఎం జగన్ అక్రమ సంపాదన కోసం బినామీల తో నాసిరకం మద్యం తయారుచేయించి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.



## పలు వేడుకల్లో భూపేష్ సుబ్బరామిరెడ్డి

పెద్దముడియం మండలం పెద్దపసుపుల గ్రామంలో శ్రీ గుమ్మటము స్వామి ఉరుసు సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి. అలాగే గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గ్రామంలో పర్యటించి 15 కుటుంబాలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి. పార్టీలో చేరిన వారిలో లక్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి. వెంకట్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. పవన్ కుమార్ రెడ్డి. వెంకట నాగభూషణం రెడ్డి. వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి. చల్లా శ్రీనివాసులు. వెంకటేశ్వర్లు.చల్లా ప్రసాద్. వెలువలి సురేష్ రెడ్డి. పద్మనాభ రెడ్డి. తదితర కుటుంబాలు. తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటంబ అభిమానులు పాల్గొన్నారు .

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



మానవుల పట్ల కరుణ, అంతులేని సహనం, అవధులు లేని త్యాగం సమాహారమే జీసస్ జీవితం. దయామయుడైన ఏసు ప్రభువును శిలువ వేసిన రోజే గుడ్‌ఫ్రైడే. కరుణామయుడి శాంతి సందేశాన్ని ఆచరిద్దాం.
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# "ప్రజలకు క్షమాపణ చెబుదాం"... అంటే బాగుంటుంది

జగన్ నిజస్వరూపాన్ని ఈ నాలుగున్నర సంవత్సరాలలో ప్రజలు గ్రహించారని, ఇప్పటికైనా " ప్రజలకు క్షమాపణ చెపుదాం. " అనే కార్యక్రమాన్ని వైసిపి నేతలు నిర్వహిస్తే బాగుంటుందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ ఎద్దేవా చేశారు. జగనన్నే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం అనే నినాదంతో వైసీపీ ప్రజా ప్రతినిధులు గడపగడపకు కార్యక్రమం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శుక్రవారం కడప నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఒక



ఛాన్స్ అని నమ్మి ప్రజలు వైసిపి ప్రభుత్వానికి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినందుకా, ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్, గంజాయి ప్రదేశ్‌గా మార్చినందుకా, ఎస్సీ ఎస్టీలపై దాడులు, సహజ వనరుల దోపిడి, ప్రజలపై ఆర్థిక భారం మోపడం, చెత్త పన్నుల వసూలు, నిరుద్యోగులను మోసం చేసినందుకు నమ్మాలా అంటూ వారు ప్రశ్నించారు. అన్ని వర్గాలకు భవిష్యత్ లేకుండా చేసిన ముఖ్యమంత్రి మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. 4 సంవత్సరాల పాలనలో పూర్తిగా విఫలం చెంది ఇపుడు నన్ను నమ్మండి అంటూ ప్రజల్లోకి వెళ్తే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంపై విసుగు చెందిన ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి జగన్ జగన్మోహన్ రెడ్డి చెప్పే అబద్దాలు నమ్మే స్థితిలో లేరని అలాంటిది ప్రజలకు ఏమి భరోసా కల్పిస్తారని విమర్శించారు.

## అంధ మహిళకు పెన్షన్ అందజేసిన టిడిపి నాయకులు



ప్రభుత్వం పెన్షన్ ఇవ్వకుంటే నెల నెల పెన్షన్ డబ్బులు మేమందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు నెరవేర్చారు. శుక్రవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం లక్ష్మంపల్లి పంచాయతీ యర్రబోరెపల్లి గ్రామంలో అంద మహిళ మరియమ్మకు మాట చెప్పిన ప్రకారం రెండో సారి పెన్షన్ ఉమామహేశ్వర నాయుడు సూచనల మేరకు చంద్రన్న స్ఫూర్తి తో ఉమన్న ఆర్థిక సాయం రూ. 2750లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అధికార ప్రతినిధి రామరాజు, మండల కన్వీనర్ తిప్పేస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బజ్జప్ప, ఉప సర్పంచ్ గురుమూర్తి, మాజీ ఎంపీపీ చిత్తప్ప, ఖాదర్ వలి, సీనియర్ నాయకులు వడ్డే ఈరన్న, రామప్ప, బద్రి, మాజీ డీలర్ ఈరన్న, ములకలేడు గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహులు, వార్డు మెంబర్ హనుమంతు, వీరాంజనేయులు, వెంకటేష్, రామప్ప, బసన్న, హనుమన్న, లక్ష్మన్న, భూస్వామి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన గన్ని వీరాంజనేయులు

ఉంగుటూరు మండలం నారాయణపురం, యెల్లమిల్లిపాడూ గ్రామాలలో పలు కుటుంబాలను శుక్రవారం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పరామర్శించారు. నారాయణపురం కు చెందిన పల్లి దానయ్య కి ఇటీవల రోడ్డు ప్రమాదం సంభవించి వైద్య చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండడంతో వారిని పరామర్శించడం జరిగింది. అనంతరం యర్రమిల్లిపాడు కు చెందిన చిలుకూరి నారాయణ రావు భార్య శేషారత్నం అనారోగ్యంతో బాధపడుతూ.. ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండడంతో వారిని పరామర్శించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సప్పా వీరబాబు, పాతూరి విజయ్ కుమార్, రెడ్డి సూర్యచంద్రరావు, పుసులూరి ప్రకాశరావు, పాతూరి సత్యన్నారాయణ, నల్లా ఆనంద్, నెక్కలపూడి సత్యన్నారాయణ, నేకూరి ఆశీర్వాదం, చిలుకూరి రాజేష్, వివిధ హెూదాలలో ఉన్న టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయం: నవాజ్



మళ్లీ జగన్‌ను నమ్మితే నట్టేట ముంచుతాడని స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో తన కార్యాలయం నందు శు క్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నవాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మమ్మల్ని పుట్టించినటువంటి దేవుని తప్ప ప్రజలు ఎవరిని నమ్మరని కొత్త అవతారం ఎత్తి ప్రజల ముందుకు రావడానికి నువ్వే నా నమ్మకం అంటూ ప్రజల ముందుకు కొత్త అవతారంలో జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని నవాజ్ అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే ఎర్రకోట కుటుంబాన్ని ఎమ్మిగనూరు ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని నవాజ్ అన్నారు. నువ్వే నా నమ్మకం అంటూ ఇంటి దగ్గర జోలీలు తగిలించుకొని వచ్చిన ఈ వైఎస్ఆర్సిపి నాయకులను ప్రజలు తమ సమస్యలపై నిలదీయాలని నవాజ్ అన్నారు.

## నెల్లూరులో చంద్రబాబు సభకు తరలిన దర్శి టిడిపి యువత



ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం నేడు నెల్లూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జెన్ ఫార్ మీటింగ్ తలపెట్టారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ తెలుగు యువత దర్శి నియోజకవర్గ యువత తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అధినేత సూచించినట్లు వారు తెలియజేశారు. కార్యక్రమాలను దర్శి పట్టణ అధ్యక్షులు వాసు తదితరులు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డికి ఘన సన్మానం



ఆర్డీటీ సంస్థ చేపట్టిన "స్పందించి సాయం అందించు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి తిక్కారెడ్డి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఆర్డీటీ సంస్థకు విరాళంగా అందజేశారు. ఆర్డీటీ సంస్థ ఆర్ డి రామేశ్వరి, కోసిగి ఏరియా ఏటియల్ క్రిష్ణయ్య, సీఓలు నారాయణ, బసవరాజు పాలకుర్తి తిక్కారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## అచ్చెన్నాయుడుతో టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు భేటీ



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నెల్లూరు వేణుగోపాల స్వామి కళాశాల మైదానంలో జరుగుతున్న సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడికి సాదరంగా ఆహ్వానం పలికి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## టీడీపీ జోనల్ 4 సమీక్షలో చల్లా రామచంద్రారెడ్డి

నెల్లూరు నగరంలో శుక్రవారం నిర్వహించిన టీడీపీ జోన్ 4 సమీక్షా సమావేశానికి పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి శుక్రవారం హాజరయ్యారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో సమావేశమై నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు రామనాథం నాయుడు, ధనంజయ నాయుడు, గోపి నాయుడు, మల్లెల సురేష్, బండ్ల రమేష్, అన్సర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## ఇక ఇంటర్ బోర్డు వంతు వచ్చేసింది

రాష్ట్రంలో జగన్ సర్కార్ పని తీరు పిట్ట కొంచెంబి కూత ఘనం అన్నట్లుగా తయారైంది. వస్తున్న రాబడి ఎటు పోతుందో అన్న విషయం పక్కన పెడితే నిద్రలో ఉన్న లేకపోయినా ప్రచారం కోసం ఏదో ఒక పథకం ప్రారంభించడం. దానికి పైసా కూడా ఇవ్వకుండా ఆయా మాతృ సంస్థల నుంచి లాగేసుకొని అమలు చేయడం వైసిపి రివాజుగా మార్చుకుంది. ఇప్పుడు ఈ ఖాతాలోకి ఇంటర్ బోర్డు చేరింది. ప్రభుత్వం ప్రతిష్టాకరమని ప్రకటించుకున్న నాడు నేడు పథకం అమలుకు పిల్లల ఫీజు లే ఆధారమయ్యాయి. వారు కట్టిన ఫీజులను ఇంటర్ బోర్డు రూపాయి ,రూపాయి పేర్చుకుంటూ రాగా జగన్ ప్రభుత్వం ఒక దెబ్బతో మొత్తం నిధులను లాగేస్తోంది. ఎవరు అడగకపోయినా గొప్పల కోసం పోయి చేపట్టిన ఇంటర్ కాలేజీల్లో నాడు నేడు పథకానికి రాష్ట్ర సర్కార్ నిధులు మళ్ళించింది. ఇప్పటికే రెండు విడతల్లో రూ.110 కోట్లు నాడునేడుకు చెల్లించగా మరో రూ. 180 కోట్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ డబ్బులు కూడా ఇచ్చేస్తే ఇంటర్ బోర్డుకి మిగిలేది రూ. 20 కోట్లు మాత్రమే నన్న విషయం తెలిస్తే భవిష్యత్తులో ఇంటర్ బోర్డు పరిస్థితి ఎలా ఉండబోతుందో ఇట్టే ఊహించుకోవచ్చు. ఎన్నో దశాబ్దాలుగా పైసా, పైసా కూడా పెట్టుకుంటూ వస్తున్న ఫీజు డబ్బులను నాడుబి నేడు పథకం పేరుతో లాగేసుకావడం తో విద్యా శాఖ వర్గాల నుంచి కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో టీలు, పేపర్లకు కూడా ప్రభుత్వం వైపు దీనంగా చూడాల్సిన పరిస్థితి వస్తుందేమోనన్న ఆందోళన విద్యాశాఖలో కనిపిస్తోంది. వచ్చే సంవత్సరం పుస్తకాల కొనడానికి డబ్బులు ఉన్నాయా లేదా అని చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా ఉంటే ప్రభుత్వం పెద్దల ఆదేశాలతో అబ్బే అటువంటి పరిస్థితి ఏమీ లేదంటూ అధికారులు బింకం ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో 470 ప్రభుత్వం ఇంటర్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 430 కాలేజీలలో నాడునేడు పథకం కింద అభివృద్ధి చేయాలని వైసిపి సర్కార్ నిర్ణయించింది. ఇందుకోసం రూ. 288 కోట్లు అవసరమని అంచనా వేశారు. ముందు చూపు లేకుండా హడావిడిగా ప్రారంభించిన ఈ ఈ పథకానికి ప్రభుత్వం ఒక పైసా కూడా విడుదల చేయకపోవడం గమనార్హం. ప్రభుత్వం 100 డబ్బులు లేవు కాబట్టి ఇంటర్ బోర్డు నిధులను అందుకోసం వినియోగించాలని ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది, దీని కోసం ప్రభుత్వం కొంత నిమిత్తం ఇస్తుందని, కొంత బోర్డు నుంచి తీసుకుంటుందని తొలుత భావించారు. కానీ ఇప్పుడు 100% నిధులు ఇంటర్ బోర్డువేనని ప్రభుత్వం తేల్చేసింది. మొదట రూ. 90 కోట్లు ఇంటర్ బోర్డు నాడు నేడు కు ఇచ్చింది. ఇటీవల మరో రూ. 20 కోట్లు బదిలీ చేసింది. ప్రభుత్వం అంచనాల ప్రకారం మరో రూ180 కోట్లు కావాలి. ఇంటర్మీడియట్ ఉద్యోగుల జీతాలకు తప్ప ప్రభుత్వం ఇతర ఇతర నిధులు ఇవ్వదు. అలాగే ఇంటర్ బోర్డులో అన్ని నిధులను ఎప్పుడు తీసుకోదు. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం నాడు నేడు కోసం ఇంటర్ బోర్డు నిధులు తీసుకుని ఖర్చు చేస్తూ ఇది తమ ఘనతగా చాటుకోవటం విచిత్రంగా ఉంది. వైసీపీ నాడు నేడు పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాకరమైనదిగా ప్రభుత్వం ప్రతిష్టాకరమైంది గా చెప్పుకుంటుంది గాని పైసా మాత్రం విదిల్చిన పాపానికి పోవడం విడ్డూరంగా ఉంది. డిగ్రీ కాలేజీల్లోనూ నాడుబనేడు అమలు చేయాలని సర్కార్ ఆలోచన చేస్తున్నది. దీనితో తమ నిధులను కూడా ప్రభుత్వం లాగేస్తుందేమోనని యూనివర్సిటీలు, కాలేజీలు భయపడే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి.

## జిత్తుల మారి నక్క జగన్: ఆలపాటి రాజేంద్రప్రసాద్




ఎత్తులు, జిత్తులు తెలియకపోతే జగన్ బాబాయ్ హత్యను టీడీపీపైకి నెట్టి ఎలా అధికారం దక్కించుకున్నాడు? కుయుక్తులు తెలియకపోతే తన తండ్రిని రిలయన్స్ వారే చంపించారని ప్రజల్ని నమ్మించి, ఆ సంస్థకు చెందిన ఆస్తుల్ని ధ్వంసంచేయించి, చివరకు సదరు సంస్థ అధినేత ముఖేశ్ అంబానీ చెప్పినవారికే రాజ్యసభ ఎలా ఇచ్చాడు? ఏంచేశాడని ప్రజలు జగన్‌ను నమ్మాలి? రాష్ట్రాన్ని అప్పులపాలుచేసినందుకా? నకిలీమద్యం అమ్మకాలతో ఆడబిడ్డల తాళిబొట్లు తెంచుతున్నందుకా? ఉద్యోగాలు, ఉపాధి లేకుండాచేసి, యువతను మాదకద్రవ్యాలు, గంజా యికి బానిసల్నిచేసినందుకా? రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకా? బీసీలు, దళితులు, మైనారిటీల్ని హింసిస్తూ, న్యాయంగా వారికి దక్కాల్సి న వాటిని లేకుండా చేసినందుకా అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. శుక్రవారం గుంటూరు టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. "తనకు ఎత్తులు, జిత్తులు, కుయుక్తులు తెలియవంటున్న జగన్, వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయాడని, ఆత్మహత్య చేసుకున్నాడని, తరువాత టీడీపీ హత్యచేసిందని ఎలా చెప్పాడు? ఏ ఎత్తూ లేకపోతే తనతండ్రి చనిపోవడానికి కారణం రిలయన్స్ సంస్థ అని చెప్పి, తనపార్టీవారితో రిలయన్స్ స్టోర్లపై దాడులుచేయించి, మరలా ఆసంస్థ అధినేత ముఖేశ్ అంబానీ చెప్పినవారికే జగన్ ఎలా రాజ్యసభ పదవి ఇచ్చాడు? ఏపీలో ఎవరులేనట్టు ఎక్కడో ఉత్తరాదికి చెందిన వ్యక్తికి రాజ్యసభ సీటు ఎందుకు ఇచ్చాడు. సొంతతల్లిని, చెల్లిని అధికారంలోకి వచ్చేందుకు వాడుకొని వారిని ఇప్పుడు రోడ్డున పడేయడమేనా జగన్ సాధించిన మంచితన మా అన్నారు. జగన్ పోకడ, వైఖరి, అతని అహంకారపూరిత ప్రవర్తన నచ్చనందునే సొంతపార్టీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పక్కచూపులు చూశారు. ప్రజలకు ఇచ్చినహామీల్లో ఏం నిలబెట్టుకున్నాడని జగన్ ను మరలా నమ్మాలి? కేజీ నుంచి పీజీ వరకకు అందరికీ ఉచిత విద్య అందిస్తానన్న హామీని నెరవేర్చినందుకు జగన్ ను నమ్మాలా? ఏటా ప్రతిరైతుకి రూ.12,500లు చొప్పున రూ.50వేలు ఇస్తాననిచెప్పి, ఇప్పటికీ రూ.30వేలు మాత్రమే ఇచ్చినందుకు రైతుల జగన్ ని నమ్మాలా? పంటలబీమా కింద రూపాయి కూడా రైతులు కట్టాల్సిన పనిలేదని చెప్పి, చివరకు ప్రభుత్వ వాటాగా కట్టాల్సిన సొమ్ముకూడా కట్టకుండా రైతులకు పంటలబీమా సొమ్ము దక్కకుండా చేసినందుకు జగన్ ని అన్నదాతలు నమ్మాలా? అసెంబ్లీలో ప్రతిపక్షనేత చంద్రబాబు పంటలబీమా సొమ్ముపై జగన్‌ని నిలదీస్తే, ఆఘమేఘాలమీద అప్పటికప్పుడు బీమాసొమ్ము తాలూకా బకాయిలు విడుదలచేస్తూ జగన్ జీవో ఇచ్చింది నిజంకాదా? రైతులకు విత్తనాలు, ఎరువులు, సబ్సిడీరుణాలు, గిట్టుబాటుధర ఏవీ అందించలేని రైతుభరోసా కేంద్రాలు పెట్టి, వాటిముసుగులో కర్షకుల్ని దోచుకుంటున్నందుకు వారు జగన్ ని నమ్మాలా? డ్వాక్రా రుణాలు ఒకేసారి మాఫీచేస్తానని చెప్పి లబ్ధిదారులసంఖ్యలో కోతపెట్టి, విడతలవారీగా ఇస్తున్నందుకు అక్కచెల్లెమ్మలు జగన్ ను నమ్మాలా? దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తాననిచెప్పి, పుస్తెలు తెంపుతూ, వేలకోట్లు దండుకోవడానికి అక్రమ మద్యం వ్యాపారం సాగిస్తున్నందుకు జగన్ ని ఆడబిడ్డలు నమ్మాలా అన్నారు.

## జగన్‌వి నంగనాచి కబుర్లు: బోండా ఉమా



4 ఏళ్ల జగన్ పాలనలో పేదల జీవితాలు తలకిందులయ్యాయని, తన అసమర్థపాలనపై ప్రజలు ప్రశ్నిస్తూ, తిరగబడు తుంటే, మరలా వారిని నమ్మించేందుకు ముఖ్యమంత్రి బోగస్ కార్యక్రమాలు, పచ్చిఅబద్ధాలతో వారిని వంచించేందుకు సిద్ధమయ్యాడని, మరోసారి జగన్ ని నమ్మితే ప్రజలతో నేలనాకిస్తాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. మంగళగిరి లోని పార్టీజాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "జగన్ నిన్న తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం బోగస్ పథకం, చంద్రబాబు 104 వాహనాలద్వారా ఒకవైద్యుడు, ఇతరసిబ్బందిని, మందుల్ని, వైద్యపరికరాల్ని గ్రామాలకు పంపి, అక్కడే ప్రజల కు మెరుగైన వైద్యసేవలు అందించారు. ఆవ్యవస్థను నిర్వీర్యంచేసిన జగన్ ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్ పేరుతో పనికిరాని కార్యక్రమాన్ని ప్రారంభించాడు. తనకు డబ్బులేదంటున్న జగన్ దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి ఎలా అయ్యాడు? దిప్రింట్ వెబ్ సైట్ కథనంలో పేర్కొన్న తనఆస్తులపై ఏం సమాధానం చెబుతాడు? ప్రజలముందు జగన్ మాట్లాడిన మాటలన్నీ పచ్చిఅబద్ధాలు. ఆర్థికంగా తాను బలవంతుణ్ణి కాదని జగన్ నిన్న చిలకలూరిపేటలో చెప్పడం పచ్చిబూటకం. దేశంలోని ముఖ్యమంత్రులందరికంటే జగన్మోహన్ రెడ్డి ధనవంతుడని, ది ప్రింట్ వెబ్ సైట్ పరిశోధనాత్మక కథ నంలో పేర్కొంది. దానిపై ముఖ్యమంత్రి ఏంసమాధానం చెబుతారు? తనకు సంబంధించి జగన్ డిక్లేర్ చేసిన ఆస్తులలెక్కింపు ఆధారంగానే సదరు వెబ్ సైట్ ఆయనే అత్యంతధనవం తుడైన ముఖ్యమంత్రి అని తేల్చింది. ఇంకా బయటకు ప్రకటించని జగన్ ఆస్తుల్ని లెక్కిస్తే ప్రపంచ దేశాధ్యక్షులు అందరికంటే ఆయనే ముందుంటా డేమో. దిప్రింట్ వెబ్ సైట్ కథనంపై ముఖ్యమంత్రి ఏంసమాధానం చెబుతాడు? తనకు పేపర్లులేవు.. డబ్బులేదు.. అంగబలం, ఆర్థికబలం లేదంటూ నంగనాచి కబుర్లతో జగన్ ప్రజల్ని ఇంకా మోసగించాలని చూస్తున్నాడు. తనకు పేపర్ లేదని, తనవద్ద డబ్బులేదని, అంగబలం, ఆర్థికబలం లేదని నంగనాచి కబుర్లు చెబుతూ జగన్ ప్రజల్ని ఇంకామోసగించాలని చూడటం సిగ్గుచేటు. సాక్షిపత్రిక, టీవీఛానల్ ఎవరివో జగన్ చెప్పాలి. ఆయనకు తొత్తులుగా మారి, ఆయనకు వంతపాడుతున్న ఇతర టీవీ ఛానల్స్ సంగతేమిటో కూడా ముఖ్యమంత్రి నోరువిప్పాలి. జగన్ నల్లధనం పెట్టుబడులు పెట్టిన అనేక టీ.వీ.ఛానల్స్ ఇప్పటికీ ఆయనకు బాకా ఊదుతున్నాయి. వేలకోట్ల పెట్టుబడి పెట్టబట్టే జగన్ తమ్మినా, దుగ్గినా సదరు బ్లూ మీడియా విచ్చలవిడిప్రచారం చేస్తోంది. తన అవినీతిసొమ్ముతో నెలకొల్పిన సాక్షిమీడియా, తాను పెట్టుబడిపెడితే, తనకు బాకా ఊదుతున్న బ్లూమీడియాలు ఎవరివో, వాటికి జగన్ కు ఉన్న సంబంధంఏమిటో ఆయనే సమాధానం చెప్పాలి. 5ఏళ్లలో 25లక్షలఇళ్లు నిర్మిస్తాననిచెప్పిన జగన్ ముక్కిమూలిగీ. 4ఏళ్లలో 5ఇళ్లు కట్టాడు. 5ఏళ్లల్లో 25లక్షలఇళు నిర్మిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన జగన్, 4ఏళ్ల పాలనలో ముక్కి మూలిగీ కేవలం 5ఇళ్లుమాత్రమే కట్టాడని కేంద్రప్రభుత్వమే పార్లమెంట్లో చెప్పింది. టీడీపీప్రభుత్వం పేదలకోసం నిర్మించిన

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అధికారంలోకి రాగానే అమరావతిపై కుట్రలు. సీపీఎస్ విషయంలో నాలుక మడతేశారు. మద్యనిషేధంపై మడమ తిప్పారు. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అంటూ మరోమోసం. నిజాలు మాత్రమే మాట్లాడతా అంటూ 46 నెలలుగా అబద్ధాలతోనే జగన్ ప్రజల్ని మభ్యపెడుతున్నారు. - దేవినేని ఉమా

# జనం అంటే జగన్‌కి కక్ష: బాలకృష్ణ

యువశక్తిని సంఘటితంచేసి, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టడమే ధ్యేయంగా, టీడీపీ ప్రభుత్వం ప్రజలకు, రాష్ట్రానికిచేసిన మేలు, ఈప్రభుత్వం చేస్తున్న విధ్వంసం, వినాశనాన్ని గురించి ప్రజలకు తెలియచెప్పడానికే టీడీపీ యువనేత నారా లోకేశ్ కంకణ బద్ధుడై యువగళం పాదయాత్ర చేపట్టారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తెలిపారు.

శుక్రవారం ఆయన శింగనమల యువగళం క్యాంప్ సైట్లో మీడియాతో మాట్లాడారు. ఆ వివరా లు క్లుప్తంగా ఆయన మాటల్లోనే మీకోసం...! " రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం. యువత ఎక్కడ తనను ప్రశ్నిస్తారోనని జగన్ వారిని డ్రగ్స్, గంజాయి మత్తులో జోగేలా చేస్తున్నాడు. యువగళం పాదయాత్రకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా లోకేశ్‌ను ప్రజలు ఆదరిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజలు ఎదొర్కుంటున్న సమస్యలు, కుంటుపబడిన రాష్ట్రాభివృద్ధి, పాలకుల అవినీతి గురించి లోకేశ్ బాగా చెబుతున్నారు. రాష్ట్రంలో చెత్తప్రభుత్వం అసమర్థపాలన సాగిస్తోంది. పోలవరం ప్రాజెక్ట్‌ను సంవత్సరంలో పూర్తిచేస్తామన్నారు. 4ఏళు అయ్యింది. ఎక్కడా ఎలాంటి పనిజరిగింది లేదు. చివరకు కాపర్ డ్యామ్ దెబ్బతింటే, దాన్నికూడా బాగుచేయలేని అసమర్థస్థితిలో ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమైంది. పరిశ్రమలులేక, ఉపాధిదొరక్క యువత వలసపోతున్నారు. సామాజిక పింఛన్లకు కోతపెట్టే దుస్థితికి వచ్చారు. జీతాలు ఇవ్వడానికి కూడా అప్పులుచేయాల్సిన దుస్థితికి ప్రభుత్వం వచ్చింది. గంజాయిసాగు, అమ్మకాల్లో ఏపీనే నెంబర్ వన్ స్థానంలో ఉంది. ఇళ్లపై పన్ను, మరుగుదొడ్లపై పన్నుతో పాటు, ఆఖరికి చెత్తపై కూడా పన్నువేయడం ప్రజల దౌర్భాగ్యం కాకమరేమిటి? వైసీపీఎమ్మెల్యేలు, మంత్రులు ఇసుక, మద్యంమాఫియాలు, భూకుంభకోణాల్లో మునిగితేలుతున్నారు. రాజధాని అమరావతినిర్మాణాన్ని అపహాస్యంగా మార్చారు. భూములిచ్చిన రైతులు న్యాయంకోసం ఉద్యమిస్తే, వారికి అడ్డంకులు కల్పిస్తూ అనందిస్తున్నారు. రైల్వేజోన్ ఊసే ఎత్తడంలేదు. ప్రత్యేకహెూదా తెచ్చి పరిశ్రమలురాబట్టి, ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పిస్తామన్నారు. 4ఏళ్లు అయినా ఎప్పుడూ కేంద్రంతో దానిగురించి మాట్లాడిందిలేదు. కేంద్రంనుంచి నిధులుకూడా రాబట్టుకోలేని దుస్థితిలో



ఏపీప్రభుత్వం ఉంది. 17లక్షలకోట్లలో సుమారు రూ.7లక్షలకోట్లు విద్యుత్ రంగానికి ఖర్చుపెట్టామంటూ గిగాబైట్ అన్నారు. ముఖ్యమంత్రికి గిగాబైట్ కి, మెగాబైట్ కి తేడాతెలుసా? అలాంటివాటి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులు, అక్రమఅరెస్ట్ లు. బడ్జెట్లో అంకెలగారడీతో ప్రజల్ని మసిపూసి మాయచేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది." అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు తెలుగుజాతికోసం స్థాపించిన పార్టీ తెలుగుదే శం. కూడు, గుడ్డ, నీడ నినాదంతో పార్టీనిస్థాపించింది. పేదలకుసేవ చేయడమే ధ్యేయంగా ముందుకు సాగిన మహానుభావుడు ఎన్టీఆర్ గారు. ఆయనబాటలోనే చంద్రబాబుగారు పార్టీ ని సంక్షేమం, అభివృద్ధి అనే రెండుచక్రాలతో సమర్థవంతంగా నడిపించారు. ఈ ప్రభుత్వంలో వినాశనం తప్ప ఎక్కడైనా అభివృద్ధి అనేది ఉందా? సలహాదారుల్ని పెట్టుకొనివారికి జీతాలి స్తూ జగన్ ఎందుకూ పనికిరాని పాలనచేస్తున్నాడు. మూడేళ్లు రాజధానిపేరుతో పబ్బంగడి పాడు, తరువాత నవరత్నాలపేరుతో లక్షలకోట్ల అప్పులుతెచ్చి, అంతిమంగా రాష్ట్రాన్నే నాశనం చేశాడు. మరలా జగన్ అధికారంలోకివస్తే, ప్రజలు బతికేపరిస్థితే ఉండదు. ప్రజలు ఎవరిమాయలోనే పడి మోసపోకుండా ఆలోచించి నిర్ణయంతీసుకోవాలి. రాష్ట్రం మరోశ్రీలంక కాకుండా ప్రజలే మంచినిర్ణయం తీసుకోవాలి. మరలా వైసీపీకి ఓటేస్తే అందరం రాష్ట్రం విడిచి పోవడంతప్ప మరోమార్గంలేదని ప్రజలకు మనవిచేస్తున్నాను. ప్రజలే వారికోసం, రాష్ట్రంకో సం వారికున్న ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా, సమర్థవంతంగా వినియోగించాలని కోరు తున్నాను. కులాలరొచ్చులోపడి, నవరత్నాలమోజులో పడి, భవిష్యత్ ను విస్మరించి, ఓటుని నిర్వీర్యంచేసి రాష్ట్రవినాశనానికి కారకులుకావద్దని ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాను

.

జనం అంటే జగన్ కు కక్ష. అందుకే వారిని హింసిస్తూ మరలా వారే తనను ఆదరించాలం టూ సైకోలా ప్రవర్తిస్తున్నాడు.

యుగళంపాదయాత్రలో యువతే కాదు, మహిళలు, వృద్ధులు, అందరూ భారీస్థాయిలో పా ల్గొంటున్నారు. నాకు వ్యక్తిగతవిషయాలు, దాపరికాలు ఏమీఉండవు. నా జీవితం తెరిచిన పుస్తకం. లోకేశ్ యువగళం పాదయాత్ర ఫలాలు ప్రజలందరికీ అందాలి. వైసీపీలోని బుడగ పగిలిపోయే సమయంవచ్చింది. వైసీపీఎమ్మెల్యేలే అసంతృప్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డారు. వైసీపీఎమ్మెల్యేలు చాలామంది స్వచ్ఛందంగా టీడీపీలోచేరి ప్రజాసేవ చేస్తామంటున్నారు. ప్రధానిమోదీ రాష్ట్రంలోజరిగే నేరాలు, ఘోరాలగురించి ప్రస్తావించి, వాపోయారు. తెలుగుదేశంపార్టీ యొక్క నిజాయితీ, పట్టుదలపై ఇతరపార్టీలవారు కూడా ఇష్టంతో ఉన్నారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కుడు అంతా పబ్జీఆటకే పరిమితం. మద్యం, డ్రగ్స్ . గంజాయిని యువతలోకి చొప్పించి, వారు నోరెత్తకుండా చైతన్యహీనుల్నిచేసి, ఎవరూ ప్రశ్నించకుండా చేయాలన్నదే పాలకులఉద్దేశం. జనంపై జగన్ కు కక్ష. కక్షసాధింపుల్లో భాగంగానే ప్రజల్ని ఇంతదారుణంగా హింసిస్తున్నారు. జగన్ అనే సైకోదెబ్బకు రాష్ట్రప్రజలు రోగుల్లామారి నానాఅవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలో టీడీపీప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను, పేదలకు ఇవ్వడానికి జగన్మోహన్ రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి? లక్షలాదిఇళ్లను పట్టించుకోకుండా గాలికొదిలేయడంతో అవన్నీపాడుపడ్డాయి. జగన్ వాటిని పేదలకు ఇచ్చి నా ఎవరూ వాటిలోకివెళ్లవద్దు అనికోరుతున్నా. నన్నురాజకీయంగా ఆదరిస్తున్న హిందూపురం ప్రజలకు హృదయపూర్వక ధన్య వాదాలు తెలియచేస్తున్నాను. నటుడిగా, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వరిస్తున్నాను. తెలుగుదేశం అధికారంలోకి వచ్చే శు భసూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి తుదిశ్వాసతో జీవిస్తున్నాడు..ఆ విషయం అతనికీ తెలుసు. వాస్తవాలు బయటపెట్టడం లో మీడియాకూడా వెనుకంజవేయకుండా ధైర్యంగా వ్యవహరించాలి. ముఖ్యమంత్రి పబ్లిక్ మీటింగుల్లో మాట్లాడేమాటలన్నీ పచ్చి అబద్ధాలే. ప్రజల్ని హింసిస్తూ, మరలా నన్ను ఆదరించండి అని ఆయనే అనడం విచిత్రంగా ఉంది." అని అన్నారు

## జనం నమ్మట్లేదనే జగన్ మారీచ జిత్తులు



జనం నమ్మట్లేదనే ఏపీ సీఎం జగన్ మారీచ జిత్తులు మళ్లీ ప్రారంభించారని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. దేశంలోనే ఇంత ఫెయిల్యూర్ సీఎం ఎక్కడా లేడన్నారు. సొంత పార్టీలోనే అంతర్గత తిరుగుబాట్లతో దిక్కుతోచని స్థితి ఏర్పడిందన్నారు. పంజాబ్‌లా మారిందనే ప్రధాని మోదీ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. రామ రాజ్యం కన్నా రాక్షస రాజ్యంపైనే జగన్‌కు మోజెక్కువన్నారు. అందుకే ఒంటిమిట్ట రాములోరి కల్యాణానికి ఎగ్గొట్టాడని యనమల పత్రికా ప్రకటనలో యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

## మాట తప్పి మడం తిప్పిన జగన్ రెడ్డి

ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ పెన్షన్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రద్దు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అది చేయకపోవడం మాట తప్పి మడం తిప్పాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా విమర్శించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో జరిగిన తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికల రావని జగన్మోహన్ రెడ్డి చెప్పాడంటే, అవి తప్పకుండా



వస్తాయని ప్రజలు గమనించాలన్నారు. రామన్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి డబ్బు, దౌర్జన్యం, రౌడీయిజం, దొంగ ఓట్లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికలలో గెలవాలని చూస్తున్నట్లు వ్యూహరచన, అనుమానాలు ఉన్నాయని, దానికి తోడు కేంద్ర ప్రభుత్వం అండదండలు జగన్ రెడ్డికి ఉన్నట్లు వినబడుచున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఎన్నికలను అన్ని విధాలా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ వివిధ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టవరం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముఖ్య సమస్యలను నమోదు చేసుకున్నారు. రోడ్లు డ్రైనేజీలు తెలుగుదేశం ప్రభుత్వంలో వేసినవని, ఈ ప్రభుత్వంలో కనీసం త్రాగునీరు అందించలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, కొప్పనీడి నాగు, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కుడిపూడి పార్థసారథి, రేవు ప్రభుదాసు, మల్లుల బాలకృష్ణ, వేండ్ర సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/

రాహుల్ గాంధీపై అనర్హత వేటును సాకుగా చూపి పార్లమెంటు సమావేశాలకు అంతరాయం కలిగించిన ప్రతిపక్ష నేతలను ప్రజలు క్షమించరు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో లేదు. కుల, వారసత్వ రాజకీయాలే డేంజర్‌లో ఉన్నాయి.

- అమిత్ షా, కేంద్రహోంమంత్రి



# ‘పెన్షన్’ సమీక్షకు ప్యానెల్

## ఆర్థిక కార్యదర్శి సోమనాథన్ నేతృత్వం

ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ విధానాన్ని సమీక్షించేందుకు ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ నేతృత్వంలో నలుగురు సభ్యుల కమిటీని ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఏర్పాటు చేసింది. జాతీయ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్ నిర్మాణం దృష్ట్యా ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే విధంగా అందులో ఏమైనా మార్పులు చేర్పులు అవసరమా అని కమిటీ సూచిస్తుంది. దాని నిబంధనల ప్రకారం ఆర్థికపరమైన చిక్కులు, మొత్తం బడ్జెట్ స్థలంపై ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎన్‌పిఎస్ కింద కవర్ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనరీ ప్రయోజనాలు మెరుగుపరిచే ఉద్దేశంతో వాటిని సవరించే చర్యలు కమిటీ సూచిస్తుంది. తద్వారా ఆర్థిక వివేకం సాధారణ పౌరులను రక్షించడానికి వీలు ఏర్పడుతుంది. సోమనాథన్ అధ్యక్షతన ఉండే ఈ కమిటీలో పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ), వ్యయ శాఖ ప్రత్యేక కార్యదర్శి, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్‌డీఏ) ఛైర్మన్ సభ్యులుగా ఉంటారు. గత నెలలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఆర్థిక కార్యదర్శి అధ్యక్షతన కమిటీ ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పిఎస్ కింద పెన్షన్‌ల సమస్యను పరిశీలిస్తుందని, ఆర్థిక వివేకాన్ని కొనసాగిస్తూ ఉద్యోగుల అవసరాలను పరిష్కరించే విధానాన్ని రూపొందిస్తుందని చెప్పారు. అనేక బిజెపియేతర రాష్ట్రాలు డీఏ-



లింక్డ్ పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్)కి తిరిగి రావాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో, మరికొన్ని రాష్ట్రాల్లోని ఉద్యోగుల సంస్థలు కూడా దీని కోసం డిమాండ్‌ను పెంచుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన వచ్చింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ స్కీమ్‌కు తిరిగి రావాలనే తమ నిర్ణయాన్ని కేంద్రానికి తెలియజేశాయి. ఎన్‌పీఎస్ కింద పేరుకుపోయిన కార్పస్‌ను తిరిగి చెల్లించమని అభ్యర్థించాయి. 2004 జనవరి 1 తర్వాత రిక్రూట్ అయిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఓపీఎస్‌ని పునరుద్ధరించే ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుంటుందనే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

## బీజేపిలోకి నల్లారి

కాంగ్రెస్ మాజీ నాయకుడు, అవిభక్త ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం బీజేపీ లో చేరారు. ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసిస్తూ, ప్రతిపక్ష పార్టీ నాయకత్వాన్ని తిట్టిపోశారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సమక్షంలో ఆయన బిజెపిలో చేరారు. ప్రజల తీర్పును అంగీకరించలేక కోర్సు దిద్దుబాటు చేయలేక పోవడం పట్ల కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. తామే తగనవారమని, మిగిలినవారంతా తప్పు మార్గాన్నే అనుసరిస్తారని కాంగ్రెస్ నేతలు నమ్ము తారని వ్యాఖ్యానించారు. వారు నియంత్రించడానికి అధికారం కావాలి కానీ కష్టపడి పనిచేయడం లేదా బాధ్యత వహించడం ఇష్టం లేదని గత నెలలోనే కాంగ్రెస్‌ను విడిచిపెట్టిన ఆయన చెప్పారు. కాంగ్రెస్‌తో తన కుటుంబా నికి ఆరు దశాబ్దాల అనుబంధాన్ని ఉటంకిస్తూ, తాను పార్టీని వీడుతానని ఎప్పుడూ ఊహించలేదని రెడ్డి అన్నారు. అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ దెబ్బతింటోందని, దాని హైకమాండ్ ఇతరులతో ఇంటరాక్ట్ కావడం లేదని, వారి అభిప్రాయాన్ని తీసుకోవడం లేదని ఆయన అన్నారు. రెడ్డి 1984 నుంచి కాంగ్రెస్ క్షీణతతో విభేదించారు. మరి యు దేశం పట్ల వారి కృషి మరియు నిబద్ధత కోసం మోడీ నేతృత్వంలోని అధికార పార్టీ నాయకుల ఆలోచనలో స్పష్టత, స్థిరత్వం ఉన్నాయని, సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ లక్షణమని ఆయన అన్నారు. అవినీతిపై పోరులో మోదీ నిబద్ధతను కూడా రెడ్డి కొనియాడారు.

## పోలీసుల సెలవులు మింగిన ‘అమృతం’

పంజాబ్ రాష్ట్ర పోలీసులకు ఈనెల 14వ తేదీ వరకూ లీవులు రద్దు చేశారు. రాష్ట్ర పోలీసులకు పట్టుబడ కుండా తప్పించుకుని తిరుగుతున్న ఖలిస్థాన్ అనుకూల నేత అమృత్‌పాల్ సింగ్ ఈనెల ద్వితీయార్థంలో సిక్కు నేతలతో సమావేశమయ్యేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తల నేపథ్యంలో పోలీస్ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈనెల 14వ వైశాఖి ఉత్సవం సందర్భంగా 'సర్బత్ ఖల్సా' ఏర్పాటు చేయాలని అమృత్‌పాల్ కోరి నట్టు తెలుస్తున్న నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సెలవులను రద్దు చేసినట్టు అధికారులకు పంజాబ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌరవ్ యాదవ్ ఒక సందేశం పంపినట్టు తెలుస్తోంది. ఇప్పటికే మంజూరు చేసిన సెలవులు రద్దు చేయడమే కాకుండా, ఏప్రిల్ 14 వరకూ కొత్త సెలవులు ఇవ్వరాదని పోలీసు శాఖాధిపతులకు ఆయన ఆదేశాలిచ్చారు. అఖల్ తక్త్ సమావేశానికి వేర్పాటువాద నేత అమృత్‌పాల్ సింగ్ పంపినట్టు చెబుతున్న రెండు వీడియోలు ఇప్పటికే వెలుగు చూశాయి. వైశాఖి సందర్భంగా అమృత్‌సర్‌లోని అఖల్ తఖ్త్ నుంచి బటిండాలోని డండమ సాహిబ్ వరకూ ఊరేగింపు జరపాలని అఖల్ తఖ్ చీఫ్‌లను అమృత్‌పాల్ కోరారు. అయితే దీనిపై అఖల్త్ తక్త్ చీఫ్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, ఎస్‌జీపీసీ ప్రధాన కార్యదర్శ గురుచరణ్ సింగ్ గ్రెవా ల్ తెలిపారు. చివరిసారిగా షర్బత్ ఖల్సా కాంగ్రిగేషన్ 1986 ఫిబ్రవరి 16లో జరిగింది.

## కొనసాగుతున్న కుర్మీ ఆందోళన.. 64 రైళ్లు రద్దు

మూడు రోజులుగా కొనసాగుతున్న సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని ముఖ్యమైన ఖరగ్‌పూర్-టాటానగర్; అద్రా-చాండిల్ సెక్షన్లలో వివిధ కుర్మీ సంస్థలు రైలు పట్టాలను అడ్డుకుని ఆందోళన చేయడంతో శుక్రవారం కనీసం 64 ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు రద్దు చేశారు. తమను షెడ్యూల్డ్ తెగగా గుర్తించాలని, సర్నా మతాన్ని గుర్తించాలని, కుర్మలి భాషను ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ వివిధ కుర్మీ సంస్థలు రైల్ దిగ్బంధనం చేయడంతో దూరప్రాంత ప్రయాణికులు, స్థానిక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అద్రా డివిజన్‌లోని అద్రా-చాండిల్ సెక్షన్‌లోని కుస్తార్ స్టేషన్‌లో, ఖరగ్‌పూర్ డివిజన్‌లోని ఖరగ్‌పూర్-టాటానగర్ సెక్షన్‌లోని ఖేమసులి స్టేషన్‌లో రైల్వేకు సంబంధం లేని సమస్యలపై కొంతమంది వ్యక్తులు దిగ్బంధనం ఏప్రిల్ 5 నుంచి 225 కి పైగా రైళ్లు రద్దయ్యాయని సౌత్ ఈస్టర్న్ రైల్వే అధికారి ఒకరు తెలిపారు.

## మిషనరీల కన్నా హిందూ గురువుల సేవలే మిన్న : భగవత్

నాలుగు దక్షిణాది రాష్ట్రాల్లో హిందూ ఆధ్యాత్మిక గురువులు అందిస్తున్న సేవ.. మిషనరీల కంటే చాలా ఎక్కువని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ శుక్రవారం అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్రీయ సేవాసంఘం కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, సేవ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడటానికి దారి తీస్తుందని, సమాజంలోని ఏ వర్గమైనా నిరాదరణకు గురైతే, దేశ అభ్యున్నతి కోసం దానిని ఎత్తివేయాలని అన్నారు. సాధారణంగా దేశంలోని మేధావులు తమ సేవ కోసం మిషనరీలను ప్రస్తావిస్తారని, కానీ, నాలుగు దక్షిణాది రాష్ట్రాల్లో హిందూ ఆధ్యాత్మిక గురువులు అందించిన సేవ మిషనరీలు చేసిన దానికంటే ఎక్కువని భగవత్ అన్నారు.

## ఖర్గేను కలిసిన సిద్ధూ



రోడ్ రేజ్ కేసులో సుమారు పది నెలల పాటు పాటియాలా జైలులో శిక్ష అనుభవించి గత శనివారంనాడు జైలు నుంచి విడుదలైన కాంగ్రెస్ సీనియర్ నేత, పంజాబ్ మాజీ మంత్రి నవజ్యోత్ సింగ్ సిద్ధూ శుక్రవారం ఢిల్లీలో పలువురు కాంగ్రెస్ ప్రముఖులను కలుసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్‌లను ఆయన కలుసుకున్నారు. దీనికి ముందు గురువారంనాడు ఆయన పార్టీ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని ఢిల్లీలో కలుసుకున్నారు. వరుసపెట్టి కాంగ్రెస్ అగ్రనేతలను సిద్ధూ కలుస్తుండటంతో పంజాబ్ రాజకీయాల్లో మళ్లీ సిద్ధూకు కీలక పాత్ర అప్పగించే అవకాశాలు న్నాయన్న ఊహాగానాలు వినిపిస్తు న్నాయి. తొలుత రాహుల్, ప్రియాంకను కలిసిన అనంతరం తాము కలుసుకున్న ఫోటోను సిద్ధూ షేర్ చేశారు. దీనికి ఒక ట్వీట్‌ను జోడించారు. "ఇవాళ నా మార్గదర్శకుడు రాహుల్, నా స్నేహితుడు, తత్వవేత్త, గైడ్ ప్రియాంకను కలిశాను. మీరు నన్ను జైలుకు పంపవచ్చు, నన్ను భయపెట్టవచ్చు, నా ఆర్థిక ఖాతాలన్నింటినీ బ్లాక్ చేయు వచ్చు, కానీ పంజాబ్ కోసం, నా నాయకుల కోసం నాకున్న కమిట్ మెంట్‌ను ఒక్క అంగుళం కూడా వెనక్కి మళ్లించలేరు" అని సిద్ధూ ట్వీట్ చేశారు.

## గవర్నర్ల అప్రజాస్వామిక పాత్ర చిదంబరం



బిజెపి నియమించిన గవర్నర్లు తమ అధికారాలను అతిక్రమించి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతున్నారని, ఆమోదించిన బిల్లులను నిలుపుదల చేయాలనే తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం శుక్రవారం మండిపడ్డారు. గురువారం చెన్నైలోని రాజ్‌భవన్‌లో 'థింక్ టు డేర్' సిరీస్ కోసం సివిల్ సర్వీస్ ఔత్సాహికులతో తన ఇంటరాక్షన్ సందర్భంగా, రాష్ట్రపతి ఆమోదం కోసం తనకు పంపిన అసెంబ్లీ బిల్లులపై రవి వ్యాఖ్యానించారు. గవర్నర్‌కు మూడు ఎంపికలుంటాయని, ఆమోదం ఇవ్వడం, నిలిపి వేయడం - బిల్లు చనిపోయిందని ఆయన వివరించారు. మూడోది బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేయడమని చెప్పారు. ఇది గవర్నర్ విచక్షణాధికారం అని రవి చెప్పారు.

# ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఒకే వ్యక్తి రెండు చోట్ల పూర్తిగా న్యాయం చేయడం సాధ్యం కాదని అనుకో వద్దు. ఈ పదవిలో ఉంటూ మంది తల్లిని అనిపించుకోవడం పెద్ద కష్టంగా అనిపించ లేదు. ఇన్నేళ్లలో దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. - జెసిండా ఆర్డెర్న్, న్యూజిలాండ్ మాజీ ప్రధాని



## తిరుగుబాటు, జుంటాకు భీకర పోరు

బ్యాంకాక్ - మయన్మార్ తిరుగుబాటుదారులకు, మిలటరీకి మధ్య జరిగిన భీకర పోరుతో వేలాది మంది ప్రజలు థాయ్‌లాండ్‌లోకి పారిపోయారని థాయ్ అధికారులు తెలిపారు. రెండేళ్ల క్రితం ఆర్మీ తిరుగుబాటులో ఆంగ్ సాన్ సూకీ పౌర ప్రభుత్వం కూలినప్పటి నుంచి మయన్మార్‌లో గందరగోళం నెలకొంది. థాయ్‌లాండ్‌లోని తక్ ప్రావిన్స్‌కు సరిహద్దులో ఉన్న కరెన్ స్టేట్ ఔట్‌పోస్ట్ టౌన్ మైవాడ్డీ సమీపంలో మయన్మార్ సైన్యం, సాయుధ జాతి తిరుగుబాటుదారుల మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు థాయ్ అధికారులు తెలిపారు. 10 ప్రాంతాల్లో దాదాపు 3,998 మంది థాయ్‌లాండ్ తాత్కాలిక ఆశ్రయంలోకి పారిపోయారని తక్ ప్రావిన్షియల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు

### థాయ్‌కు పారిపోతున్న ప్రజలు

ప్రజలకు ఆహారం, నీటిని అందిస్తున్నాయి. స్థానిక సాయుధ బలగాలు, పోలీసులు, పౌర పరిపాలన పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తక్ అధికారులు తెలిపారు. దీర్ఘకాలంగా స్థాపించిన తిరుగుబాటు గ్రూపులు, అలాగే డజన్ల కొద్దీ పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్ మిలీషియాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్భవించాయి. సైన్యంతో తరచూ ఘర్షణ పడుతున్నాయి. ఈ పోరాటం వారి ఇళ్లకు ముప్పు వాటిల్లుతున్నందున పౌరులు క్రమం తప్పకుండా సమీపంలోని థాయ్ సరిహద్దు గుండా పారిపోవాల్సి వస్తోంది. తిరుగుబాటు గ్రూపులు, అనుబంధంగా ఉన్న మిలీషియా, మిలిటరీ మధ్య ఇటీవలి పోరాటంతో ఆగ్నేయ కరెన్ రాష్ట్రంలో ఉద్రిక్తతలు పెరిగాయి. జుంటా వ్యతిరేక కరెన్ నేషనల్ ఆర్మీ నాయకుడు ఈ ప్రాంతంలో ఘర్షణలను ధ్రువీకరించారు. 2,000 మంది ప్రజలు స్థానభ్రంశం చెందారు, సరిహద్దు దాటారు, థాయ్ వైపుకు వచ్చారని పదోహ్ సా థమైన్ తున్ చెప్పారు. జనవరిలో కరెన్ రాష్ట్రంలో, క్యోనెడో, సరిహద్దు పట్టణం పయాథోంజు చుట్టూ జరిగిన తీవ్రమైన పోరాటంలో అనేక మంది పౌరులు థాయిలాండ్‌కు పారిపోయారు. స్థానిక పర్యవేక్షణ బృందం ప్రకారం, ఫిబ్రవరి 2021లో మిలటరీ అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్‌లో 2,700 మందికి పైగా పౌరులు మరణించారు. దాదాపు 3,900 మంది మరణించిన పౌరుల సంఖ్యకు తిరుగుబాటు వ్యతిరేక పోరాట యోధులను జుంటా నిందించింది.

## హమాస్‌పై ఇజ్రాయెల్ రాకెట్ దాడి

జెరూసలేం - లెబనాన్, గాజాలోని హమాస్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ రాకెట్ దాడిచేసింది. జెరూసలేంలోని అల్-అక్సా మసీదుపై పోలీసుల దాడుల నేపథ్యంలో ఉద్రిక్తతలు అదుపు తప్పడంతో ఈ పరిణామం చోటు చేసుకుంది. దిగ్బంధించిన దక్షిణ తీరప్రాంతాన్ని నియంత్రిస్తున్న హమాస్‌కు చెందిన సొరంగాలు, ఆయుధాల తయారీ కేంద్రాలు, అలాగే విమాన వ్యతిరేక కాల్పులకు ఉపయోగించే భారీ మెషిన్ గన్ సహా లక్ష్యాలను తమ జెట్‌లు ఛేధించాయని ఇజ్రాయెల్ చెప్పడంతో గాజాలోని వివిధ ప్రాంతాలను భారీ పేలుళ్లు సంభవించాయి. జెరూసలేంలోని అల్-అక్సా మసీదుపై ఈ వారం పోలీసుల దాడుల తర్వాత ఉద్రిక్తతలు అదుపు తప్పడంతో, రాకెట్ దాడులకు ప్రతీకారంగా ఇస్లామిక్ గ్రూప్ హమాస్‌పై ఇజ్రాయెల్ సైనిక దళాలు శుక్రవారం తెల్లవారుజామున లెబనాన్, గాజాలో దాడి చేశాయి. తెల్లవారుజామున దక్షిణ లెబనాన్‌లోని హమాస్ లక్ష్యాలను కూడా తాకినట్లు సైన్యం తెలిపింది. ఇక్కడ రషీదియే శరణార్థి శిబిరం చుట్టుపక్కల నివాసితులు మూడు భారీ పేలుళ్ల జరిగాయని తెలిపారు. ఇంతకుముందు రాకెట్లు ప్రయోగించిన ప్రాంతానికి సమీపంలోని వ్యవసాయ భూమిలోని చిన్న నిర్మాణాన్ని దాడి తాకినట్లు రెండు లెబనీస్ భద్రతా వర్గాలు



తెలిపాయి. వారి వద్ద ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. లెబనాన్ నుంచి ఉత్తర ఇజ్రాయెల్ ప్రాంతాల వైపు రాకెట్ దాడులకు ప్రతిస్పందనగా ఈ దాడులు జరిగాయి. ఇజ్రాయెల్ అధికారులు హమాస్‌పై నిందలు వేశారు. లెబనాన్ నుంచి 34 రాకెట్లను ప్రయోగించగా, అందులో 25 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ ద్వారా అడ్డగించామని మిలటరీ తెలిపింది. 2006లో ఇజ్రాయెల్ భారీ ఆయుధాలతో కూడిన హిజ్బుల్లా ఉద్యమంతో యుద్ధం చేసిన తర్వాత ఇదే అతిపెద్ద దాడి.

### కూలిన ఆర్మీ హెలికాప్టర్

టోక్యో - 10 మంది సిబ్బందితో కూడిన జపాన్ ఆర్మీ హెలికాప్టర్ గురువారం దక్షిణ ద్వీపంలోని సముద్రంలో కూలి పోయిందని అధికారులు అనుమానం వ్యక్తంచేశారు. ఈ ప్రాంతంలో విమాన భాగాలను పోలి ఉండే శిథిలాలు కను గొన్నారు. ఈ ప్రదేశం టోక్యోకు నైరుతి దిశలో దాదాపు 1,800 కి.మీ. చైనా పెరు గుతున్న సైనిక దృఢత్వానికి ప్రతిస్పం దనగా జపాన్ తన రక్షణ సామర్థ్యాలను పెంచుకుంటోంది.

### ఉమ్రా ప్రమాదంలో ఐదుగురు భారతీయుల మృతి

రియాద్ - మక్కాలో ఉమ్రా చేయడానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు సహా ఐదు గురు భారతీయులు గురువారం ప్రాణాలు కోల్పోయారు. అహ్మద్ అబ్దుల్ రషీద్, తన గర్భిణీ భార్య, కుమార్తెతో పాటు, మహ్మద్ షాహిద్ ఖత్రీ, అతని భార్య, కొడుకుతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా రియాద్‌లో మరో కారు ఢీకొట్టింది.

### వృద్ధులను మోసం చేసిన భారత జాతీయుడికి జైలు

వాషింగ్టన్ - అమెరికాలోని వృద్ధులను మోసం చేసినందుకు ఓ భారతీయుడికి 33 నెలల జైలు శిక్ష, 2.4 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయ స్థానం ఆదే శించింది. ఆశిష్ బజాజ్, 29, గత ఏడాది ఆగస్టు 4న నెవార్క్ ఫెడరల్ కోర్టులో డిస్ట్రిక్ట్ జడ్జి ముందు నేరాన్ని అంగీకరించాడు.

### ఉక్రెయిన్‌కు సాయంపై అమెరికా సీక్రెట్ పేపర్స్ లీక్

న్యూయార్క్ - రష్యా దాడికి సిద్ధపడడంలో ఉక్రెయిన్‌కు సహాయం చేయడానికి యుఎస్, నాటో ప్రణాళికల రహస్య పత్రాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారాల్లో లీక్ అయ్యాయి. నిర్దేశించిన భద్రతా ఉల్లంఘనను పెంటగాన్ అంచనా వేస్తోంది. కనీసం ఐదు వారాలకు చెందిన పత్రాలు, ఆయుధ డెలివరీలు, శిక్షణా షెడ్యూల్‌ల గురించి సున్నితమైన సమాచారాన్ని కలిగి ఉన్నాయని తెలుస్తోంది నివేదించబడింది.

## ఆర్థిక వృద్ధిలో సగభాగం భారత్, చైనాలదే!



వాషింగ్టన్ - ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3 శాతం కంటే తక్కువ వృద్ధిని సాధిస్తుందని, 2023లో ప్రపంచ వృద్ధిలో భారత్, చైనాల వాటా సగం ఉంటుందని ఐఎంఎఫ్ చీఫ్ చెప్పారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా గత సంవత్సరం ఉక్రెయిన్‌పై రష్యా సైనిక దాడి, ఉగ్రమైన మహమ్మారి తరువాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర మందగమనం కొనసాగుతోందని హెచ్చరించారు. 1990 నుంచి మా అత్యల్ప మధ్యకాలిక వృద్ధి అంచనా, గత రెండు దశాబ్దాల నుంచి సగటున 3.8 శాతం కంటే తక్కువని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో 3 శాతం కంటే తక్కువ వృద్ధిని సాధించడం ద్వారా నెమ్మదిగా ఆర్థిక కార్యకలాపాల కాలం పొడిగిస్తామని ఆమె తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



“ చేపల వ్యాపారంలోకి దిగాలనుకుంటే తగినంత భూమిని ఎంచుకోవాలి. భవిష్యత్తులో వ్యాపారాన్ని విస్తరించేటప్పుడు అది మీకు ఉపయోపడుతుంది. లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.

# వేసవిలో దుక్కులతో భూములకు బోలేడు లాభాలు

వేసవిలోనే భూమిని లోతుగా దున్నడంతో వర్షాకాలంలో తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా చేస్తుంది. భూమిని లోతుగా దున్నడంతో భూమిపై పొరలు కిందికి, కిందికి ఉన్న పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా మారుతుంది. భూమిలో తేమశాతం పెరిగి, భూసారం వృద్ధి చెందుతుంది. పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణ చేసుకోవచ్చు. దుక్కులు దున్నేముందు పొలంలో గొర్రెలు, మేకలు, పశువుల మందలు తోలడం చేయించాలి. పొలంలో వాటి విసర్జన పదార్థాలు భూమిలో ఇంకి భూసార వృద్ధికి దోహదపడతాయి. వేసవి దుక్కులు దున్నే ముం దు పశువుల పెంటపోగు, కంపోస్టు ఎరువులు, చెరువులోని పూడిక మట్టిని వేయడంతో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది. పంటలు చేతికి వచ్చే ముందు ఎండు ఆకులు, చెత్త చెదారాన్ని కాల్చివేయకుండా వాటిని పొలంలోనే ఉంచి లోతుగా దుక్కులు చేయడంతో నేల పొరల్లో కలిసిపోయి ఎరువుగా మారుతుంది. తద్వారా భూసారం పెరిగి పంట కు కావాల్సిన పోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి. వేసవిలో లోతుగా దున్నడంతో భూమిలో ఉన్న చీడపురుగుల గుడ్లు, లార్వాలను పక్షులు, కొంగలు, కాకులు తిని నాశనం చేస్తుంటాయి. భూమిలో ఉండే శిలీంద్ర బీజా లు మట్టిపైకి రావడంతో అధిక ఉష్ణోగ్రతతో వ్యాధి కలుగజేసే శక్తిని కోల్పోయి పంటలకు తెగుళ్ళ సోకుకండా దోహదపడుతుంది. పంట లు లేని సమయంలో కలుపు మొక్కలు పెరిగి నేలలోని నీరు, పోషక పదార్థాలను గ్రహిస్తాయి. కలుపు మొక్కలు పంటల దిగుబడిని తగ్గిస్తుంటాయి. లోతుగా దున్నడంతో కలుపు మొక్కలు నేలపైకి వచ్చి అధిక ఉష్ణోగ్రతలతో నశిస్తాయి. ఫలితంగా తదుపరి పంటల సాగులో కలుపు మొక్కల తాకిడి బెడద తక్కువగా ఉంటుంది.





తెలుసుకుందాం..

## హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అంటే ఏమిటి?

హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అంటే కేవలం నీరు, ద్రవరూపంలో ఉన్న సూక్ష్మ పోషకాలను పంపిణీ చేసేందుకు ట్యాంకర్, పైపులతో కూడిన నిర్మాణ స్వరూపం ద్వారా సాగు చేయడం. హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అనేది విదేశాల్లో బాగా పాపులర్ అయింది. ఇప్పుడిప్పుడే ఈ నూతన వ్యవసాయ పద్ధతి ఇండియాలోకి అడుగుపెడుతోంది. ఈ పద్ధతిలో వ్యవసాయం చేయాలంటే మట్టి అవసరం లేదు. నీరు కూడా చాలా తక్కువ. ఇక క్రిమిసంహారక మందుల ఖర్చు కూడా ఎక్కువ ఉండదు. కొబ్బరి పీచుతో తయారుచేసిన కోకోపిట్‌ను ట్రేలలో పరిచి అందులో విత్తనాలు వేస్తారు. ట్రేలను నీళ్లతో తడిపితే చాలు. ఇక మొలకలు వచ్చి తర్వాత డ్రిప్ పద్ధతిలో నేరుగ వేళ్లకే సాగునీరు అందిస్తారు. ఇక మొక్కలు పెరగడానికి అవసరమయ్యే నత్రజని, క్యాల్షియం, జింక్, ఐరన్ వంటివన్నీ డ్రిప్ ద్వారా అందిస్తారు.

కోళ్ల పెంపకం

## పెరటి కోళ్లను నాశనం చేస్తున్న 'ఫౌల్ టైఫాయిడ్' వైరస్

పెరటి కోళ్లతోపాటు ఫారం కోళ్లలోనూ అధిక మరణాలు కలిగించే వ్యాధి 'ఫౌల్ టైఫాయిడ్'. సాల్మొనెల్లా గాలిసేరియం అనే బ్యాక్టీరియా ద్వారా ఇది వ్యాపిస్తుంది. వ్యాధి సోకి చనిపోయిన కోళ్లలో 3 నెలల వరకు బ్యాక్టీరియా జీవించే ఉంటుంది. నీళ్లు, దాణా, పాత్రలు కలుషితమైతే ఈ వ్యాధి ప్రబలుతుంది. వ్యాధికి గురైన కోళ్లలో రక్తహీనత వచ్చి, బక్క చిక్కిపోతాయి. ఈకలు రాలిపోతాయి. వ్యాధికి గురైన కోళ్లు, చనిపోయిన పిల్లలు, ఈగల ద్వారా ఒకదాని నుంచి మరో దానికి వ్యాప్తి చెందుతుంది. వ్యాధికి గురైన కోళ్లకు యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష చేసి దానికి సరిపోయే యాంటీ బయాటిక్ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. 'ఫ్యుల్లోరం' వ్యాధికి ఉపయోగించే ఔషధాలను కూడా ఉపయోగించవచ్చు.

# రైతులకు మేలుచేసే సోలార్

సోలార్ లైట్ల వినియోగంతో రైతులతోపాటు వినియోగదారులు కూడా లాభపడుతున్నారు. ఐదెకరాల్లో మిర్చి పంటకు పురుగుల మందు కొట్టడానికి సుమారు రూ. 25 వేలు ఖర్చు చేయాల్సి వస్తున్నది. మోతాదుకు మించి రసాయన మందుల వినియోగం వల్ల భూసారంపై ప్రభావం చూపుతున్నది. ఈ సమస్యలకు చెక్ పెడుతూ.. సోలార్ లైట్ల వినియోగం వల్ల రూ. 20 వేల దాకా ఖర్చు తగ్గుతున్నది. వినియోగదారులకూ రసాయన మందులు వాడని ఉత్పత్తులు అందుతున్నాయి. దీంతో ఇతర రైతులు కూడా తమ చేలలో సోలార్ లైట్లు పెట్టుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు.



## మూగజీవాలకు పారాసాక్స్ వైరస్: నివారణ చర్యలు

మూతిపుండు వ్యాధి జీవాలను ఎక్కువగా ఇబ్బంది పెడుతుంది. పారాపాక్స్ వైరస్‌తో ఈ వ్యాధి సోకుతుంది. ఈ సూక్ష్మజీవులు చర్మపు పొక్కుల్లో నివాసం ఉంటాయి. జీవాల పెదవులపైనా, నోటిలో గాయాలైనప్పుడు శరీరంలోకి ప్రవేశిస్తాయి.
వ్యాధి లక్షణాలు : వ్యాధికి గురైన జీవాల పెదాలు, ముఖంపైన పొక్కులు కనిపిస్తాయి. వ్యాధి ముదిరేకొద్దీ.. పొక్కులు పెదవులంతా వ్యాపిస్తాయి. ఫలితంగా జీవాలు మేత తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. నాలుగు నుంచి ఐదు నెలల గొర్రెలు, మేక పిల్లలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతుంటాయి. పెద్దజీవాల్లో వ్యాధి అంతగా వ్యాపించదు. చికిత్స : ముందుగా జీవాల నోటిపై ఏర్పడ్డ పుండ్లను పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేయాలి. పశువైద్యుడిని సంప్రదించి, యాంటీబయోటిక్ మందులను వాడాలి. వ్యాధికి గురైన జీవాలకు తేలికగా అరిగే గంజిని తాగించాలి.

## చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రసన్న కుమార్ బెజవాడ దర్శకత్వంలో నాగార్జున కొత్త చిత్రం చేయనున్నారు. ఈ చిత్రంలో నాగార్జున మధ్యవయస్కుడిగా.. వయసు పైబడిన వ్యక్తిగా రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సినిమాలో ఆయన పాత్ర, లుక్ చాలా మాస్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది.





**13** త్రివిక్రమ్-మహేష్‌బాబు కాంబో చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది.



### అన్ని రంగాల్లో సమానత్వాన్ని కోరుకుంటున్నారు..

బాలీవుడ్ చిత్రసీమలో పనిచేసే మహిళలు సమాన హక్కులు, వేతనాలు, గుర్తింపు కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారని చెప్పింది కథానాయిక రాధికా ఆప్టే. ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'మిస్టెస్ అండర్‌కవర్' చిత్రం త్వరలో ఓటీటీ వేదికలో విడుదలకానుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ప్రస్తుతం ప్రపంచం మొత్తం మారిపోతున్నది. అన్ని రంగాల్లో సమానత్వాన్ని కోరుకుంటున్నారు. సమాజానికి ప్రతిబింబం లాంటి సినిమాల్లో కూడా సమానత్వాన్ని పాటించాలి' అని పేర్కొంది. 'మిస్టెస్ అండర్‌కవర్' చిత్రాన్ని కామెడీ ప్రధానంగా తెరకెక్కించారు. ఇందులో రాధికా ఆప్టే గూఢచారి పాత్రలో కనిపించనుంది.



### గూస్‌బంప్స్ తెప్పిస్తున్న జై శ్రీరామ్ సాంగ్

ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ సినిమా శ్రీరామ నవమి పోస్టర్, హనుమాన్ పోస్టర్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. రామాయణం ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా జూన్ 16న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో చిత్రబృందం వరుస ప్రమోషన్‌లతో బిజీగా గడుపుతున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా మేకర్స్ హనుమాన్ పోస్టర్‌తో పాటు జైశ్రీరామ్ అంటూ సాగే ఓ సాంగ్ క్లిప్‌ను కూడా రిలీజ్ చేసింది. 59సెకండ్ల నిడివి ఉన్న ఈ పాట గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. స్మాల్ స్క్రీన్‌లోనే ఈ రేంజ్‌లో రోమాలు నిక్కబొరుస్తే.. థియేటర్ స్క్రీన్‌పైన ఇంకా ఏ విధంగా ఆకట్టుకుందోనని పలువురు నెటీజన్‌లు కామెంట్స్ చేస్తున్నారు. అజయ్-అతుల్ స్వర పరిచిన ఈ పాటకు మనోజ్ ముంతాషిర్ సాహిత్యం అందించాడు. ఇక గురువారం ఉదయం రిలీజైన హనుమాన్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



### వన్డే ప్రపంచకప్‌నకు విలియమ్సన్ దూరం?

ఇండియాలో జరుగనున్న ప్రపంచకప్‌నకు కేన్ విలియమ్సన్ దూరం కానున్నాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన విలియమ్సన్ కుడి మోకాలికి శస్త్రచికిత్స చేయనున్నారు. దీనితో అతడు అక్టోబర్-నవంబర్‌లో జరుగనున్న వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనే అవకాశం లేదు. విలియమ్సన్ కుడి మోకాలి ఆంటీరియర్ క్రూసియేట్ లిగామెంట్(ఏసీఎల్) తీవ్రంగా దెబ్బతిన్నదని, కొన్ని నెలలపాటు అతడు ఆటకు దూరంగా ఉండాలని క్రికెట్ న్యూజిలాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. దీనితో వన్డే ప్రపంచకప్‌నకు విలియమ్సన్ అందుబాటులో ఉండడు.

**ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు**

రాజస్థాన్ X ఢిల్లీ
గువాహటి - మ.3.30

# ఎవరీ మిస్టరీ స్పిన్నర్?



ఐపీఎల్ 2023 సీజన్ 16వ ఎడిషన్‌లో కోల్‌కత నైట్ రైడర్స్ బోణీ చేసింది. గురువారం రాత్రి ఈడెన్ గార్డెన్స్‌లో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును 81 పరుగులతో మట్టి కరిపించింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది కోల్‌కత నైట్‌రైడర్స్. భారీ తేడాతో నెగ్గడం వల్ల కేకేఆర్- తన నెట్ రన్‌రేట్‌ను ఒక్కసారిగా పెంచుకోగలిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత-నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ సహా ఆర్సీబీ బ్యాటర్లందరూ భారీ స్కోరును సాధించడంలో విఫలం అయ్యారు. మిగిలిన సగం మంది బ్యాటర్లు పట్టుమని 10 పరుగులు కూడా చేయలేకపోయారు. ఆర్సీబీ బ్యాటింగ్ ఆర్డర్ మొత్తాన్నీ ధ్వంసం చేశారు కోల్‌కత నైట్ రైడర్స్ స్పిన్నర్లు. వరుణ్ చక్రవర్తి-4, సుయాష్ శర్మ-3, సునీల్ నరైన్- 2.. ఈ ముగ్గురే ఆ జట్టు పతనాన్ని శాసించారు. ఈ మ్యాచ్‌లో ప్రత్యేకంగా ఆకట్టుకున్నదెవరైనా ఉన్నారంటే అతను సుయాష్ శర్మ. కేకేఆర్ స్పిన్ బౌలర్. అతని మిస్టరీ బౌలింగ్‌కు ఆర్సీబీ బ్యాటింగ్ ఆర్డర్ కకావికలమైంది. తన నాలుగు ఓవర్ల కోటాలో 30 పరుగులు ఇచ్చి ఈ యంగెస్ట్ డెబ్యూ స్పిన్నర్.. మూడు వికెట్లు నేలకూల్చాడు. డేంజరస్ దినేష్ కార్తీక్, అనూజ్ రావత్, కర్ణ్ శర్మల వికెట్లను తీసుకున్నాడు. సుయాష్ శర్మకు ఇదే తొలి ఐపీఎల్. వెంకటేష్ అయ్యర్‌కు ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఈ మ్యాచ్ ఆడాడు. ఢిల్లీకి చెందిన 19 సంవత్సరాల లెగ్ బ్రేక్ బౌలర్. ఢిల్లీ తరఫున అండర్-24లో స్టేట్ లెవెల్ మ్యాచ్‌లను మాత్రమే ఆడాడు. ఐపీఎల్ మినీ ఆక్షన్ సందర్భంగా అతణ్ని 20 లక్షల రూపాయలకే సొంతం చేసుకుంది కేకేఆర్. ఇప్పటివరకు అతను లిస్ట్ ఏ మ్యాచ్‌లు గానీ, ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు గానీ, టీ20 మ్యాచ్‌లు గానీ ఆడనే లేదు. అతను ఆడిన తొలి మ్యాచ్ ఇదే. బ్యాటర్లు పూర్తిస్థాయిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించే ఐపీఎల్‌లో అరంగేట్రంలోనే అదరగొట్టాడు. ఏ మాత్రం బెరకు లేకుండా బౌలింగ్ చేశాడు.

చైతన్యరథం

# టిటిడిపి అనుబంధ విభాగాలకు అధ్యక్షుల నియామకం

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీల పునర్ నియామకానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర పార్టీలో కీలకమైన 5 అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడుగా పొగాకు జైరామ్ చందర్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడుగా శ్రీపతి సతీష్, దళిత విభాగం(ఎస్సీ సెల్) రాష్ట్ర అధ్యక్షుడు గా పొలంపల్లి అశోక్, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడుగా పొర్లపల్లి రవీందర్, టిఎన్ టియుసి (కార్మిక విభాగం) రాష్ట్ర అధ్యక్షుడుగా ఎం కే బోస్ నియమితులయ్యారు. ఈ మేరకు శు



క్రవారం తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ టిడిపి పాత కమిటిలోనూ వీరు ఈ పదవులనే చేపట్టారు. అయితే కాసాని జ్ఞానేశ్వర్ తాజాగా చేపట్టిన నూతన కమిటీల నియామకాల్లో నలుగురు నేతలకు మరోసారి సారథ్య బాధ్యతలను అప్పగించారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నూతనంగా నియమితులైన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు కృషి చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ సూచించారు. పార్టీ అధి నాయకత్వం నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ అనుబంధ విభాగాల శ్రేణులను ముందుకు నడిపించి టీడీపీని బలోపేతం చేయాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో ఎక్కడ చూసినా టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తాయి: కాసాని



రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే కనబడతాయని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్ లో నల్గొండ జిల్లా దేవరకొండ, భువనగిరి జిల్లా ఆలేరు, నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులతో కాసాని జ్ఞానేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి టీడీపీ కార్యక్రమం ద్వారా 93 అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులు ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్తున్నారని అన్నారు.



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో గల మసీదులో కార్యక్రమానికి హాజరైన తుంగకుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ అకారపు రమేష్. వీరితోపాటు మోత్కూరు మండలం టిడిపి అధ్యక్షుడు సుదగాని పాండు టిడిపి అధ్యక్షుడు దామోరోజు సత్యనారాయణ చారి మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు మైనార్టీ సెల్ నాయకుడు సి సెల్ మండల అధ్యక్షుడు కుక్కల యాదగిరి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెంటా ఎల్లేష్ రైతు సంఘం నాయకుడు గొర్రె లింగయ్య నాయకులు సీనియర్ టిడిపి నాయకులు మల్లన్న జనార్ధన్.



జీర్‌పూర్ మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుడు సూర్వి సంతోష్ రావు తన అనుచరులతో మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు .



తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు అలీ మస్కతి కి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న టిటిడిపి ఎస్సీ సెల్ నాయకులు సంధ్యపోగు రాజశేఖర్



తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా వస్కుల కృష్ణయ్య ను తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమించారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచిస్తూ శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు ఆర్ ఎన్ ప్రసాద్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



కొడంగల్ నియోజకవర్గం లో ఇంటింటికీ తెలుగుదేశం

# టిడిపి సభ్యత్వ నమోదు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాలపై సమీక్ష



నర్సంపేట నియెజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుల సమావేశం నర్సంపేట పార్టీ ఆఫీస్‌లో ఆడప నర్సింగ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమానికి కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ పరిశీలకులు మహబూబాబాద్, అజ్మీర రాజనాయక్ టిడిపి రాష్ట్ర పరశీలకులు ముఖ్య అతిథులు గా హజరై నియెజక వర్గంలో సభ్యత్వ నమోదు ,ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మెరకు మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియెజకవర్గాల్లో సభ్యత్వ నమెదు కార్యక్రమం , ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చురుకుగా సాగుతుందని ,త్వరగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని నియెజక ఇంచార్జ్‌లను, మండల పార్టీ అధ్యక్షులను, గ్రామ పార్టీ అధ్యక్షులను ,నాయకులను కోరారు.

Chaitanyaratham Multimedia Digital Edition uploaded by Gurajala Malyadri on behalf of TELUGU DESAM PARTY. Phone: 9848032773